www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | శుక్రవారం, అక్టోబర్23, 2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:235 | పేజీలు: 8 | వెల: రూ.5/-

ఏపీ నామినేషన్లలో హింస..

ఆంధ్రప్రదేశ్‌లో మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటీసీ, జడ్పీటీసీ) ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ హింసాత్మక ఘటనల నడుమ కొనసాగుతోంది. గురువారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల్లో 31 ఎన్నికల సంబంధిత హింసాత్మక ఘటనలు నమోదయ్యాయి. అభ్యర్థులపై దాడులు, నామినేషన్ పత్రాలను చించివేయడం, పరస్పర ఘర్షణలతో పలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.డీజీపీ కార్యాలయం వెల్లడించిన గణాంకాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా 22 చోట్ల ఘర్షణలు, దాడులు జరగగా, మరో 9 ఘటనల్లో నామినేషన్ పత్రాలను లాక్కోవడం లేదా చించివేయడం వంటి చర్యలు చోటుచేసుకున్నాయి. మొత్తం 16 నామినేషన్ సెట్లు ధ్వంసమైనట్లు పోలీసులు నిర్ధారించారు. జిల్లా వారీగా చూస్తే, అనంతపురం జిల్లాలో అత్యధికంగా 8 ఘటనలు నమోదు కాగా, అన్నమయ్య, కడప, ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో మూడేసి చొప్పున ఘటనలు వెలుగుచూశాయి.

పాత ఒప్పందాలను వేగవంతం చేయాలి

- గత ఒప్పందాలను ఉత్పత్తి దశకు తేవాలని సీఎం ఆదేశం
- రాష్ట్రంలో సెమీకండక్టర్ల తయారీ ఎకోసిస్టమ్‌పై దృష్టి
- 714 ఒప్పందాల్లో 519 ప్రాజెక్టులు ప్రారంభమైనట్లు వెల్లడి



ఫిబ్రవరి 24 నుంచి ఏపీలో ఇంటర్ పరీక్షలు

- ఫిబ్రవరి 24 నుంచి మార్చి 16 వరకు థియరీ పరీక్షల నిర్వహణ
- ఫిబ్రవరి 24 నుంచి ఫస్టియర్, ఫిబ్రవరి 25 నుంచి సెకండియర్ పరీక్షలు
- ఫిబ్రవరి 1 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు




బీసీ కులగణనలో తప్పులుంటే సరిచేస్తాం

- వివరాలు నమోదు కానివారు ప్రభుత్వానికి తెలియజేయాలని సూచన
- వచ్చే కేబినెట్‌లో కులగణన లెక్కలపై చర్చ

ముదిరాజ్ నాయకులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ

హైదరాబాద్(సామాన్యుడి అస్త్రం)

బీసీ కులగణనలో తమ వివరాలు నమోదు కాలేదని భావించే వారు ముందుకొస్తే లెక్కలను సరిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అవసరమైతే బీసీ జనాభా లెక్కలను సవరించి, జాబితాలోకి రాని వారిని చేర్చుతామని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు సామాజిక న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని మాట్లాడారు. వందేళ్లలో ఎవరూ చేయని సాహసం తమ ప్రభుత్వం చేసిందని, ఏడాదిలోనే కులగణన పూర్తి చేసి తొలిసారిగా బీసీల జనాభా లెక్కలను తేల్చామని అన్నారు. ఏ కులం వారైనా తమ జనాభా తక్కువగా నమోదైందని భావిస్తే సంబంధిత వివరాలు అందించాలని సూచించారు. వచ్చే కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి లెక్కలను మరింత పక్కాగా చేస్తామని వెల్లడించారు.తనకు అవకాశం ఉంటే తన కుర్చీ చుట్టూ బలహీనవర్గాలను కూర్చోబెట్టుకోవాలన్నదే తన ఆలోచన అని రేవంత్ రెడ్డి అన్నారు. ముదిరాజ్‌లను ప్రస్తుతం బీసీ-డీ జాబితా నుంచి బీసీ-ఏలోకి మార్చాలన్న డిమాండ్‌పైనా సీఎం స్పందించారు. ఈ అంశంపై ముదిరాజ్ నాయకులు న్యాయ నిపుణులను సంప్రదించి, ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గంగపుత్రుల్లో ఉన్న అపోహలను కూడా తెలుసుకోవాలని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన పలువురికి పదవులు కల్పించామని, మిగిలిన నాయకులకు కూడా త్వరలో అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు.తన పనితీరుపై మాట్లాడుతూ పరోక్షంగా గత సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. తనకు ఇంకా వయసు, ఓపిక ఉన్నాయని, తాను ఫామ్‌హౌస్‌లో పడుకునే రకాన్ని కాదని వ్యాఖ్యానించారు.పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు.



ఏపీలో పరిషత్ నామినేషన్ల వేళ రణరంగం

- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్లు
- కడప జిల్లా నందలూరులో టీడీపీ వర్గాల మధ్య రాళ్లదాడి, గాల్లోకి కాల్పులు
- కనిగిరి, యర్రగొండపాలెంలో వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య ఘర్షణ



ఎంత వరకైనా పోరాడదాం

- వైసీపీ ముఖ్య నేతలతో ఆ పార్టీ అధినేత జగన్ భేటీ
- స్థానిక ఎన్నికలకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో చర్చ



2028లో తెలంగాణలో కాషాయ సునామీ ఖాయం

- కేటీఆర్ గడ్డంపై వ్యంగ్యాస్త్రాలు
- 2028 ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ వ్యూహాలు?
- ఎంపీ ధర్మపురి అర్వింద్

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ రాజకీయాల్లో 2028 అసెంబ్లీ ఎన్నికలపై ఇప్పటి నుంచే మాటల యుద్ధం మొదలైంది. రాష్ట్రంలో బీజేపీ మౌనంగా ఉందన్న ప్రచారాన్ని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఖండించారు. వచ్చే ఎన్నికల్లో తెరవెనుక కొనసాగుతోందని, ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా ఎన్నికల బరిలోకి దిగి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2028లో రాష్ట్రంలో కాషాయ సునామీ వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.



స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు

- హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర 2.29 లక్షలు
- దేశ రాజధాని ఢిల్లీలో కాస్త అధికంగా ఉన్న పసిడి రేట్లు



హైదరాబాాద(సామాన్యుడి అస్త్రం)

దేశీయ మార్కెట్‌లో గురువారం బంగారం ధరలు మరోసారి స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. పసిడి ప్రియులకు ఊరటనిస్తూ ధరలు కొద్దిపాటి తగ్గుదలని నమోదు చేశాయి. ఇదే క్రమంలో బంగారం బాటలోనే వెండి ధరలు కూడా క్షీణించాయి.తెలుగు రాష్ట్రాల ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, తిరుపతిలలో బంగారం ధరలు నిలకడగా కొనసాగుతున్నాయి.



దేశాభివృద్ధికి ఐక్యతే కీలకం

- 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలి: వెంకయ్య నాయుడు
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- ఆకలి, అవినీతి, అఘాయిత్యాలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

హైదరాబాద్, అక్టోబర్ 22:(సామాన్యుడి అస్త్రం)

దేశ ప్రజలందరికీ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అలాయ్ బలాయ్, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆకలి, దప్పులు లేని సమాజాన్ని నిర్మించడంతో పాటు అవినీతికి, అఘాయిత్యాలకు తావులేని దేశంగా భారత్‌ను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.గతంలో భారతీయుల మధ్య ఉన్న విభేదాలను బ్రిటిష్ పాలకులు తమకు అనుకూలంగా మలుచుకుని దేశాన్ని పాలించారని, ఆ క్రమంలో మన సంస్కృతి, సంప్రదాయాలను దెబ్బతీశారని గుర్తుచేశారు. అందువల్ల ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మనుషుల మధ్య ప్రేమను పంచుతూ, ఆత్మీయ అనుబంధాలను బలోపేతం చేసే గొప్ప వేదిక అలాయ్ బలాయ్ అని అన్నారు. మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లే ఇలాంటి కార్యక్రమాల ద్వారా మన మధ్య ఉన్న అనుబంధాలను ఇతరులతో పంచుకోవాలని సూచించారు.

ఫ్రాన్స్ అల్లర్లకు, భారత్ నిరసనలకు లింక్

- ఫాక్స్ న్యూస్ కథనాన్ని ఉటంకిస్తూ కాంగ్రెస్‌పై బీజేపీ తీవ్ర దాడి
- ఫ్రాన్స్ అల్లర్లకు, భారత్‌లోని నిరసనలకు సంబంధం ఉందన్న రిపోర్ట్



న్యూఢిల్లీ (సామాన్యుడి అస్త్రం)


ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఫ్రాన్స్‌లో చోటుచేసుకున్న అల్లర్లకు, భారత్‌లో సీఈసీకి వ్యతిరేకంగా జరిగిన నిరసనలకు మధ్య సంబంధం ఉందంటూ అమెరికన్ మీడియా సంస్థ 'ఫాక్స్ న్యూస్' ప్రచురించిన కథనాన్ని బీజేపీ ఈ సందర్భంగా ఉటంకించింది. ఇది కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు కాంగ్రెస్ పన్నిన కుట్ర అని ఆరోపిస్తూ, రాహుల్ గాంధీ ద్రోహి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది.ఫాక్స్ న్యూస్ డిజిటల్ నిర్వహించిన పరిశీలనలో, 13 దేశాలకు చెందిన 101 సంస్థలు ఈ నిరసనలను సమన్వయం చేస్తూ మద్దతు ఇస్తున్నట్లు తెలిసిందని సదరు కథనం పేర్కొంది. ఫ్రాన్స్‌లోని అశాంతికి, భారత్‌లో యువత నేతృత్వంలో జరిగిన ప్రదర్శనలకు మధ్య అంతర్జాతీయ సంబంధాలు ఉన్నట్లు ఆరోపించింది.గురువారం ఈ నివేదికను ఆధారంగా చేసుకుని బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మీడియా సమావేశంలో మాట్లాడారు. "ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశంలో అరాచకాన్ని, ద్రోహాన్ని ప్రోత్సహించే నమూనాను ప్రదర్శిస్తున్నారు.

మళ్లీ వర్షాలు

బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముఖ్యమైన హెచ్చరిక జారీ చేసింది. బంగాళాఖాతంలో అక్టోబర్ 23న (శుక్రవారం) మరో అల్ప పీడనం ఏర్పడే అవకాశం ఉందని, దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.



ఉత్తర టిబెట్‌లో భారీ భూకంపం

రిక్టర్ స్కేల్‌పై 7.0 తీవ్రత

ఇంటర్నెట్ న్యూస్,(సామాన్యుడి అస్త్రం)

చైనాలోని టిబెట్ స్వయంప్రతిపత్తి ప్రాంతంలో భారీ భూకంపం సంభవించింది. గురువారం రాత్రి స్థానిక కాలమానం ప్రకారం 10:33 గంటల సమయంలో ఉత్తర టిబెట్‌ను శక్తివంతమైన భూప్రకంపనలు వణికించాయి. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.0గా నమోదైనట్లు చైనా భూకంప కేంద్రం వెల్లడించింది.

పవన్ కల్యాణ్ రాజీనామా చేస్తున్నారంటూ ప్రచారం

- ఏపీ డిప్యూటీ సీఎంవో పేరుతో నకిలీ వాట్సప్ ఛానల్
- తమకు సంబంధం లేదని స్పష్టం చేసిన పవన్ కల్యాణ్ కార్యాలయం

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు నిర్వహిస్తున్న ఓ నకిలీ వాట్సప్ ఛానల్ వ్యవహారం కలకలం రేపుతోంది. 'డిప్యూటీ సీఎంవో, ఆంధ్రప్రదేశ్' పేరుతో నడుస్తున్న ఈ ఛానల్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని డిప్యూటీ సీఎంవో అధికారికంగా ప్రకటించింది. దీని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ఈ నకిలీ ఛానల్ ద్వారా ప్రభుత్వ గుర్తింపును దుర్వినియోగం చేస్తూ తప్పుడు సమాచారాన్ని, సంబంధం లేని కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం 'ఎక్స్' వేదికగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.



విజయవాడలో దారుణం

- వాటర్ బాటిల్ దొంగిలించాడని కొట్టి చంపారు!
- విజయవాడలో తెలంగాణకు చెందిన వ్యక్తి దారుణ హత్య

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

విజయవాడ నగరంలో అత్యంత అమానవీయ ఘటన చోటుచేసుకుంది. కేవలం రూ. 20 విలువైన వాటర్ బాటిల్ దొంగిలించాడన్న నెపంతో తెలంగాణకు చెందిన ఒక వ్యక్తిని నలుగురు వ్యక్తులు అత్యంత కిరాతకంగా కొట్టి హతమార్చారు.



ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చే అంశాన్ని పరిశీలిస్తాం

మొదటి పేజి తరువాయి

బీసీ జనాభా లెక్కల్లో మార్పులు ఉంటాయా?


రాష్ట్రంలో కులగణనను ఏడాదిలోనే పూర్తి చేసి బీసీల జనాభా వివరాలను సేకరించామని సీఎంపేర్కొన్నారు. ఏ కులానికి చెందిన వారైనా తమ జనాభా తక్కువగా నమోదైందని భావిస్తే సంబంధిత వివరాలను ప్రభుత్వానికి అందించాలని సూచించారు. అవసరమైన అంశాలపై వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చించి, లెక్కలను మరింత పక్కాగా చేసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ ప్రకటనతో వివరాల్లో సవరణలకు అవకాశం ఉంటుందా? అనే చర్చ మొదలైంది. అయితే ఎలాంటి పద్ధతిలో వివరాలను పరిశీలిస్తారు, సవరణలకు సంబంధించిన విధివిధానాలు ఏమిటి అనే అంశాలపై ప్రభుత్వం మరింత స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

ముదిరాజ్‌ల డిమాండ్‌పై సీఎం ఏమన్నారు?

ముదిరాజ్ సామాజికవర్గాన్ని ప్రస్తుతం ఉన్న బీసీ-డీ జాబితా నుంచి బీసీ-ఏ కేటగిరీలోకి మార్చాలన్న డిమాండ్‌పైనా రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ విషయంలో ముదిరాజ్ నాయకులు న్యాయ నిపుణులను సంప్రదించి, చట్టపరంగా ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గంగపుత్ర సామాజికవర్గంలో ఉన్న అపోహలను కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముదిరాజ్ వర్గానికి చెందిన పలువురికి పదవులు కల్పించామని, మిగిలిన నాయకులకు కూడా భవిష్యత్తులో అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. బలహీనవర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం, సమాన అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు.

'ఫామ్‌హౌస్‌లో పడుకునే రకాన్ని కాదు'

తన పనితీరును ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి పరోక్షంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్‌నుఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. తనకు ఇంకా వయసు, ఓపిక ఉన్నాయని, తాను ఫామ్‌హౌస్‌లో పడుకునే రకాన్ని కాదని అన్నారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చకు దారితీసే అవకాశం ఉంది. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తామని సీఎం



ప్రకటించారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహాలను ట్యాంక్‌బండ్ సమీపంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. బీసీలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. కులగణనలో వివరాలు నమోదు కానివారికి సవరణ అవకాశం ఎలా కల్పిస్తారు? ముదిరాజ్‌ల కేటగిరీ మార్పుపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? అన్న అంశాలపై తదుపరి ప్రభుత్వ ప్రకటనలు కీలకం కానున్నాయి.

పాత ఒప్పందాలను వేగవంతం చేయాలి: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ల తయారీకి అవసరమైన ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. దీంతో పాటు పోర్టులు, విమానాశ్రయాలు, రోడ్లు, రైల్వే కనెక్టివిటీని మెరుగుపరచడం ద్వారా రాష్ట్రంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాలను అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. కొత్త పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేయాలని స్పష్టం చేశారు.

2028లో తెలంగాణలో కాషాయ సునామీ ఖాయం

మొదటి పేజి తరువాయి

నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గడ్డం పెంచుకుంటే ముఖ్యమంత్రి అవుతారని ఎవరో చెప్పడం వల్లే కేటీఆర్ ఆ పని చేస్తున్నారని, అయితే ఆయన గడ్డం పెరుగుతుందే తప్ప సీఎం మాత్రం కాలేరని ఎద్దేవా చేశారు. 2028 ఎన్నికల్లో తెలంగాణలో కాషాయ సునామీ ఖాయమని, బీజేపీ ఒంటరిగానే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరినొకరు కాపాడుకుంటున్నాయని, ఈ రెండు పార్టీల మధ్య పొత్తు కోసం తెరవెనుక చర్చలు జరుగుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఈ పొత్తుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరే అడ్డంకిగా ఉన్నారని, ఆయనపై కాంగ్రెస్ అధిష్ఠానం అసంతృప్తితో ఉందని అన్నారు. బీఆర్ఎస్‌తో కుమ్మక్కై రేవంత్‌ను సీఎం పదవి నుంచి తొలగించేందుకు అధిష్ఠానం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలో బీజేపీ సైలెంట్‌గా ఉందన్న ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. రాజకీయ తుపాను సృష్టించేందుకు తెరవెనుక పనులు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా గడ్డం పెంచారని, ఆయన గడ్డం పెరిగింది కానీ కాంగ్రెస్ పార్టీ ఎదగలేకపోయిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసే పరిస్థితి లేదని,



వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోకుండానే విజయం సాధిస్తుందని అర్వింద్ స్పష్టం చేశారు.

తెలుగు రాష్ట్రాలకు మళ్లీ వర్షాలు..

మొదటి పేజి తరువాయి

ఏపీ, తెలంగాణలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం

ఆంధ్రప్రదేశ్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల హెచ్చరిక

తెలంగాణలో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి జల్లులు

ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

థాయ్‌లాండ్ గల్ఫ్, దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఆవర్తనానికి అనుబంధంగా ఈ వ్యవస్థ బలపడుతోంది. ఇది ఉత్తర అండమాన్ సముద్రం వైపు కదిలి, ఆ తర్వాత పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణించనుంది. దీని గమనం, తీవ్రతను బట్టి రెండు రాష్ట్రాలపై వాతావరణ ప్రభావం ఆధారపడి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో వర్ష హెచ్చరిక

ఆంధ్రప్రదేశ్‌పై ఈ అల్పపీడన ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. నేడు, రేపు (22, 23వ తేదీల్లో) కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ అమరావతి కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులు పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు తదుపరి సూచనలు అందే వరకు వేటకు వెళ్లవద్దని సూచించింది.

తెలంగాణలో తేలికపాటి జల్లులు

ఇక తెలంగాణలోనూ పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం బలపడే కొద్దీ ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షాల సమయంలో ప్రజలు చెట్ల కింద నిలబడటం వంటివి చేయరాదని, ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు కోత కోసిన పంటలను కాపాడుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎప్పటికప్పుడు స్థానిక వాతావరణ సమాచారాన్ని అనుసరించాలని అధికారులు

దేశాభివృద్ధికి ఐక్యతే కీలకం

మొదటి పేజి తరువాయి

రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప వేదిక 'అలయ్ బలయ్' అని ఆయన కొనియాడారు.ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సారథ్యంలో ఈ సాంస్కృతిక సమ్మేళనం జరుగుతోంది. ఈ వేదికలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం సహా పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొని సామైక్యతను చాటారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, లౌకిక దేశంలో ఏ మతాన్ని, పండుగను తక్కువ చేసి చూడకూడదని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' సాధనను దేశ ప్రజలందరూ తమ ఉమ్మడి జాతీయ లక్ష్యంగా మలుచుకోవాలని బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. కులమతాలకు, రాజకీయాలకు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అలయ్ బలయ్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి తెలిపారు.'నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్' (మత్తుపదార్థాల రహిత - అభివృద్ధి చెందిన భారతదేశం) అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎంత వరకైనా పోరాడదాం: జగన్

మొదటి పేజి తరువాయి

వైసీపీ అధినేత జగన్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరుగుతున్న హింస, అక్రమాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. చంద్రబాబు ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతోందని ఆరోపించిన జగన్, ప్రజాస్వామ్య పరిరక్షణకు న్యాయపోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు."చంద్రబాబు వ్యవస్థీకృతంగా, ఉద్దేశపూర్వకంగా హింసకు పాల్పడుతున్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నవారే హింసకు పాల్పడటం ఎక్కడా చూసి ఉండం. పోలీసులను వాడుకుని ఈ దారుణాలన్నీ చంద్రబాబు చేయిస్తున్నారు" అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో పరిస్థితి మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయిలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు ధైర్యం ప్రదర్శిస్తున్నారని జగన్ ప్రశంసించారు.

ఏపీలో పరిషత్ నామినేషన్ల వేళ రణరంగం

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ హింసాత్మకంగా మారింది. గురువారం పలు జిల్లాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఘర్షణలు చోటుచేసుకోగా, మరికొన్ని చోట్ల అంతర్గత వర్గపోరు భగ్గుమంది. రాళ్ల దాడులు, వాహనాలకు నిప్పు పెట్టడం, గాల్లోకి కాల్పులు జరపడంతో పలు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.వివరాల్లోకి వెళితే, కడప జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని నందలూరులో పరిస్థితి అదుపుతప్పింది. టీడీపీలోని రెండు వర్గాలు తమ అభ్యర్థులే నామినేషన్ వేయాలని పట్టుబట్టడంతో వివాదం చెలరేగింది. టీడీపీ అధికార ప్రతినిధి బాలసుబ్రమణ్యం, మరో నేత విజయసాగర్ వర్గీయుల మధ్య మొదలైన వాగ్వాదం తీవ్ర ఘర్షణకు, రాళ్ల దాడికి దారితీసింది. ఈ ఘటనలో ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. ఆగ్రహంతో ఓ కారుకు నిప్పు పెట్టారు.

పవన్ కల్యాణ్ రాజీనామా చేస్తున్నారంటూ ప్రచారం

మొదటి పేజి తరువాయి



ఈ వ్యవహారంపై జనసేన నాయకులు సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక వైసీపీ నేతలే వెనకుండి ఈ కుట్రకు పాల్పడుతున్నారని జనసేన నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నకిలీ ఛానల్‌ను ఎవరూ నమ్మవద్దని, అందులోని సమాచారాన్ని ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఈ ఫేక్ మెసేజ్‌లు సర్క్యులేట్ చేస్తున్న వారిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

ఉత్తర టిబెట్‌లో భారీ భూకంపం



మొదటి పేజి తరువాయి

ఉత్తర టిబెట్‌లోని నాగ్చు నగర పరిధిలో గల బాచెన్ కౌంటీలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. భూమికి కేవలం 10 కిలోమీటర్ల లోతులోనే ఇది సంభవించడంతో ప్రకంపనల ప్రభావం అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, అమెరికా జియోలాజికల్ సర్వే (ఖూ+ూ) మాత్రం భూకంపం 18 కిలోమీటర్ల లోతులో సంభవించినట్లు పేర్కొంది. భూకంప కేంద్రం ఉన్న ప్రాంతం సముద్ర మట్టానికి సగటున 4,864 మీటర్ల ఎత్తులో ఉంది. చైనాలో 2024 జనవరి తర్వాత నమోదైన అత్యంత శక్తివంతమైన భూకంపం ఇదేనని అధికారులు తెలిపారు.భూకంపం కారణంగా జరిగిన ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు తక్షణమే తెలియరాలేదు. ఆ ప్రాంతంలో జనాభా చాలా తక్కువగా ఉండటంతో పూర్తి వివరాలు అందడానికి సమయం పట్టే అవకాశం ఉంది. ప్రధాన భూకంపం తర్వాత 5.0 నుంచి 5.2 తీవ్రతతో పలుమార్లు స్వల్ప ప్రకంపనలు కూడా నమోదయ్యాయి.ఇటీవల టిబెట్-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో సంభవించిన భారీ వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల నుంచి ఆ ప్రాంతం ఇంకా తేరుకోకముందే ఈ భూకంపం రావడం ఆందోళన కలిగిస్తోంది. ఆగస్టులో హిమానీనదం కూలిపోవడం వల్ల జరిగిన ఆ విపత్తులో 1,400 మందికి పైగా మరణించగా, వేలాది మంది గల్లంతయ్యారు. భారత, యురేషియా టెక్టోనిక్ ప్లేట్లు ఒకదానికొకటి ఢీకొనడం వల్లే హిమాలయ ప్రాంతంలో భూకంపాలు తరచుగా సంభవిస్తాయని భూగర్భ శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. ప్రస్తుతం అధికారులు సహాయక చర్యలపై దృష్టి సారించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఫ్రాన్స్ అల్లర్లకు, భారత్ నిరసనలకు లింక్..

మొదటి పేజి తరువాయి

ఈ కుట్రలకు విదేశీ ఏజెన్సీలతో సంబంధాలు ఉన్నాయని నేటి నివేదిక బట్టబయలు చేసింది. కాబట్టి, ఈ ద్రోహుల నాయకుడు ఎవరు? అని ప్రశ్నించడంలో తప్పు లేదు" అని భాటియా ధ్వజమెత్తారు. దురదృష్టవశాత్తు మన ప్రతిపక్ష నేత బాధ్యతారాహిత్యంగా, అపరిపక్వంగా వ్యవహరిస్తున్నారని, లభిస్తున్న ఆధారాల ప్రకార ఆయనను దేశద్రోహి లేదా మీర్ జాఫర్ అని పిలవడంలో అతిశయోక్తి లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఫాక్స్ న్యూస్ రిపోర్ట్ ప్రకారం 'రెడ్-గ్రీన్ ఎకోసిస్టమ్ ఆఫ్ ప్రొటెస్ట్' నడుస్తోందని, ఇందులో 'రెడ్' అంటే కమ్యూనిస్ట్ వర్గాలని, 'గ్రీన్' అంటే ఇస్లామిక్ వర్గాలని ఆయన వివరించారు.మరో బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి సైతం 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. "ప్రపంచవ్యాప్త దర్యాప్తులో కాంగ్రెస్ సాగిస్తున్న అరాచకం, ప్రభుత్వాన్ని మార్చే కుట్ర బహిర్గతమైంది" అని ఆయన పేర్కొన్నారు. 'ప్రోగ్రెసివ్ ఇంటర్నేషనల్' (పీఐ) అనే కమ్యూనిస్ట్ సంస్థ ఫ్రాన్స్, అల్బేనియా, భారత్‌లోని నిరసనలకు ఒకేరకమైన సందేశాలను సమన్వయం చేసిందని, కొత్త తిరుగుబాటు ద్వారా వ్యవస్థీకృత శక్తిని సాధించడమే దీని లక్ష్యమని ఆ నివేదికను ఉటంకిస్తూ భండారి ఆరోపించారు.అంతేకాకుండా, "2025 ఏప్రిల్ 10న రాహుల్ గాంధీ, సోనియా గాంధీలు 10 జనపథ్‌లో ప్రోగ్రెసివ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఇది విదేశీ ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తుల రిమోట్ కంట్రోల్‌లో కాంగ్రెస్ ఉందనడానికి నిదర్శనం" అని ప్రదీప్ భండారి సంచలన ఆరోపణలు చేశారు. ఈ సమావేశంపై, నిరసనల సమయంలో పీఐతో సమన్వయం చేసుకున్నారా అనే అంశంపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు

మొదటి పేజి తరువాయి

'గుడ్ రిటర్న్స్' వెబ్‌సైట్ గణాంకాల ప్రకారం, గురువారం ఉదయం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర ?1,46,070గా ఉండగా, 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర ?1,33,890 వద్ద నమోదైంది. అలాగే, 18 క్యారెట్ల బంగారం ధర తులం ?1,09,550గా ఉంది.దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లోనూ దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ముంబై, బెంగళూరు, కోల్‌కతా నగరాల్లో 24 క్యారెట్ల బంగారం ధర ?1,46,070 వద్ద ట్రేడ్ అవుతుండగా, దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం స్వల్పంగా అధికంగా ?1,46,220 వద్ద నమోదైంది.మరోవైపు వెండి ధరలు కూడా స్వల్పంగా దిగివచ్చాయి. కిలో వెండిపై సుమారు ?100 వరకు ధర తగ్గింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ బులియన్ మార్కెట్లలో కిలో వెండి ధర ?2.29 లక్షలుగా ఉంది. అయితే, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, స్థానిక పన్నులను బట్టి బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ నేపథ్యంలో, కొనుగోలుదారులు తాజా ధరలను నిర్ధారించుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.

ఫిబ్రవరి 24 నుంచి ఏపీలో ఇంటర్ పరీక్షలు

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో 2027 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు థియరీ, ప్రాక్టికల్ పరీక్షల తేదీలను ఇంటర్ బోర్డు ప్రకటించింది. థియరీ పరీక్షలు 2027 ఫిబ్రవరి 24 నుంచి మార్చి 16 వరకు జరగనున్నాయి.వివరాల్లోకి వెళితే, ఇంటర్ ఫస్టియర్ (జూనియర్ ఇంటర్) పరీక్షలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి జరగనుండగా, సెకండియర్ (సీనియర్ ఇంటర్) పరీక్షలు మరుసటి రోజు, అనగా ఫిబ్రవరి 25న మొదలవుతాయి.

టీడీఆర్ పోర్టల్‌లో ఆధార్ అథెంటికేషన్..



టీడీఆర్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆధార్ వినియోగానికి తెలంగాణ ప్రభుత్వం ఆమోదం

మోసాలు, డూప్లికేట్ రిజిస్ట్రేషన్ల నివారణే ప్రధాన లక్ష్యమని వెల్లడి

ఆస్తి యజమానులు, బిల్డర్లు, డెవలపర్లకు వర్తించనున్న కొత్త విధానం

ఆధార్ వినియోగం స్వచ్ఛందం, ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాలకు అనుమతి

హైదరాబాద్, అక్టోబర్ 22,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) ప్రక్రియను మరింత పారదర్శకంగా, సురక్షితంగా మార్చేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టీడీఆర్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆధార్ ఆధారిత అథెంటికేషన్ ప్రక్రియను ప్రవేశపెడుతూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లావాదేవీలలో జరిగే మోసాలు, నకిలీ రిజిస్ట్రేషన్లు, అనధికారిక లాగిన్‌ల వంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశంనూతన విధానం ప్రకారం, ఆస్తి యజమానులు, బిల్డర్లు, డెవలపర్లు టీడీఆర్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, లాగిన్, దరఖాస్తుల సమర్పణ వంటి సేవలకు ఆధార్ ధ్రువీకరణను వినియోగించుకోవచ్చు. దీనివల్ల ఆస్తుల వివరాలను డేటాబేస్‌తో అనుసంధానం చేయడం సులభతరం కానుంది. కేవలం వినియోగదారులకే కాకుండా, డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారుల పరిపాలనాపరమైన లావాదేవీలకు కూడా ఆధార్ అథెంటికేషన్ వర్తించనుంది. దీనివల్ల రికార్డుల కచ్చితత్వం మెరుగుపడటంతో పాటు, మొత్తం ప్రక్రియలో జవాబుదారీతనం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.కాగా, టీడీఆర్ ప్రక్రియలో ఆధార్ వినియోగాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేయలేదు. ఇది పూర్తిగా స్వచ్ఛందమని ఉత్తర్వులలో స్పష్టం చేసింది. ఆధార్ కార్డుదారుల ముందస్తు అనుమతితోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా ఆధార్‌ను వినియోగించడానికి ఇష్టపడకపోయినా లేదా సాంకేతిక కారణాల వల్ల ఉపయోగించలేకపోయినా, వారికి ఎలాంటి సేవలను నిరాకరించబోమని ప్రభుత్వం వెల్లడించింది. అటువంటి సందర్భాల్లో పాస్‌పోర్ట్, ఓటర్ ఐడీ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్ లేదా ప్రభుత్వం జారీ చేసిన ఇతర ఫోటో గుర్తింపు కార్డులను ప్రత్యామ్నాయ ధ్రువీకరణ పత్రాలుగా సమర్పించవచ్చు.ఆధార్ చట్టం, సంబంధిత నిబంధనలకు లోబడే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పురపాలక శాఖ తెలిపింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియాతో సంప్రదింపులు జరిపిన అనంతరం ఈ విధానానికి ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వం పేర్కొంది

హైదరాబాద్‌లో ఫార్చ్యూనర్ బీభత్సం.. ముందున్న కారును ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలు

హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

అతివేగంతో వచ్చి కారును ఢీకొట్టిన ఫార్చ్యూనర్

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో ఫార్చ్యూనర్‌పైనే విరిగిపడ్డ స్తంభం

హైదరాబాద్, అక్టోబర్ 22(సామాన్యుడి అస్త్రం)

హైదరాబాద్ నగర శివారులోని పీర్జాదిగూడలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అతివేగంతో దూసుకొచ్చిన ఓ టయోటా ఫార్చ్యూనర్ కారు, తన ముందు వెళుతున్న మరో కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ముందున్న కారు బోల్తా పడగా, అదుపుతప్పిన ఫార్చ్యూనర్ రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఆ ధాటికి విద్యుత్ స్తంభం విరిగి నేరుగా వాహనంపైనే పడటంతో కారు తీవ్రంగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పిల్లర్ నంబర్ 57 సమీపంలోని ఒక పెట్రోల్ బంక్ వద్ద గురువారం ఉదయం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఫార్చ్యూనర్ కారు వెనుక నుంచి అతివేగంతో వచ్చి ఢీకొట్టడంతో, ముందున్న వాహనం అదుపుతప్పి పల్టీలు కొడుతూ రోడ్డు డివైడర్ వైపు దూసుకెళ్లింది. అదే సమయంలో ఫార్చ్యూనర్ వాహనం రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు స్తంభం విరిగి ఫార్చ్యూనర్ ముందు భాగంపై పడటంతో వాహనం నుజ్జునుజ్జయింది.ఈ ప్రమాదంలో వాహనాల్లో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



డిండికి పాలమూరు నీళ్లొద్దు

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి పాలమూరు ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి

ఏదుల నుంచి కాకుండా ప్రత్యామ్నాయ మార్గాల నుంచి తీసుకెళ్లండి

జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేయాలని వినతి

అధికారులతో చర్చించి అన్ని ప్రాంతాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ

హైదరాబాద్, అక్టోబర్ 22(సామాన్యుడి అస్త్రం)

: పాలమూరు నుంచి డిండి ప్రాజెక్టుకు నీటి తరలింపును ఆపాలని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. డిండి ప్రాజెక్టుకు ఏదుల నుంచి కాకుండా వేరే మార్గం ద్వారా నీరు తీసుకోవాలని నేతలు కోరారు.గురువారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవితో పాటు ఆ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి సమావేశమయ్యారు. వారు దాదాపు గంటన్నర పాటు భేటీ అయ్యారు. ఏదుల నుంచి డిండికి నీటిని తరలించే అంశాన్ని చర్చించారు. డిండి ప్రాజెక్టు విషయంలో పాలమూరు జిల్లాలోని ఇబ్బందులను మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకె ళ్లారు. డిండి ప్రాజెక్టుకు నీరు ఇచ్చేందుకు తాము వ్యతిరేకం కాదని, అయితే ఏదుల



నుంచి నీటిని తీసుకుంటే పాలమూరు ఆయకట్టుకు ఇక్కట్లు ఎదురవుతాయని చెప్పారు. పాలమూరు రైతులకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో నీటిని తరలించాలని కోరారు.అంశంపై అధికారులతో చర్చించి అన్ని ప్రాంతాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఉమ్మడి పాలమూరు ప్రజాప్రతినిధులు వెల్లడించారు. అంతేకాకుండా పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పనులను త్వరగా పూర్తిచేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరినట్లు తెలిపారు.ఏదుల నుంచి గ్రావిటీ ద్వారా నీటిని తరలిస్తే ఎగువ ప్రాంతాల్లోని పాలమూరు ఆయకట్టుకు నీటి సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు. అయితే డిండి ప్రాజెక్టుకు నీటి తరలింపు అంశంపై పాలమూరు జిల్లా నేతల్లో గత కొంతకాలంగా ఆందోళన వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ, పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులపైన చర్చించామని తెలిపారు. పాలమూరు, నల్లగొండ రైతులకు ఎటువంటి నష్టం, ఇబ్బందులు కలగకుండా చూస్తామని, అధికారులతో చర్చించిఅన్ని ప్రాంతాలకు ఆమోదయోగ్యమైన నిర్ణ యం తీసుకుంటామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి హామీ ఇచ్చారని మంత్రి- జూపల్లి తెలిపారు. తమ పాలమూరు జిల్లా ప్రయోజనాలకు అ న్యా యం చేయరనే నమ్మకం తమకు ఉందని జూపల్లి అన్నారు. పాలమూరు ప్రాజెక్టుల్లో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ త్వరలో పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు జూపల్లి చెప్పారు.

రోజువారీ ఉత్పత్తిని 140 మిలియన్ యూనిట్లకు పెంచాలి



యాదాద్రి ప్లాంట్‌లో రెండు యూనిట్లకు

కోల్ ఇండియా బొగ్గు

మూతపడిన పరిశ్రమల విద్యుత్ బకాయిల చెల్లింపులకు వన్‌టైమ్ సెటిల్మెంట్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, అక్టోబర్ 22(సామాన్యుడి అస్త్రం)

ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో విద్యుత్ కొరత తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఅధికారులను ఆదేశించారు. వ్యవసాయ, గృహ విద్యుత్ అవసరాల రీత్యా థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని రోజుకు 140 మిలియన్ యూనిట్లకు పెంచాలని సూచించారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, బకాయిల అంశాలపై గురువారం సచివాలయంలో వి ద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్ష నిర్వహించారు. మ్యాప్‌లుప్రస్తుతం రోజువారీ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సగటున 91 మిలియన్ యూనిట్లకు చేరిందని, ఇటీవల ఒక్కరోజులో 118 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి నమోదైందని అధికారులు వివరించారు. ఈ స్థాయి నుంచి ఉత్పత్తిని మరింత పెంచి రోజుకు 140 మిలియన్ యూనిట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. యాదాద్రి థర్మల్ కేం ద్రంలోని రెండు యూనిట్లకు బొగ్గు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కోల్ ఇండి యా లిమిటెడ్ నుంచి ప్రత్యామ్నాయ బొగ్గు సరఫరా అనుసంధానాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బొగ్గు సరఫరా నవం బర్ నుంచి ప్రారంభం అవుతుందని వెల్లడించారు.విద్యుత్ ఉత్పత్తి పెంపులో భాగంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. 'ఈ కేం ద్రంలోని 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు యూనిట్లు ఇప్పటికే విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఐదో యూనిట్‌ను ఈ నెల 20న గ్రిడ్‌కు అనుసంధానించామని, మిగిలిన సాంకేతిక, నిర్వహణపరమైన సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి, ఐదో యూనిటును పూర్తిస్థాయి వాణిజ్య కా ర్యకలాపాల్లోకి తీసుకువస్తున్నామని' అధికారులు భట్టికి వివరించారు.'టీజీజెన్‌కో థర్మ ల్ విద్యుత్ కేంద్రాల రోజువారీ సగటు ఉత్పత్తి 2024- 65.90 మిలియన్ యూనిట్లు, 2025- సుమారు 76. 46 మిలియన్ యూనిట్లు ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ 21 నాటికి 90.97 మిలియన్ యూనిట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రోజుకు 14.51 మిలియన్ యూనిట్ల మేర, సుమారు 19 శాతం పెరుగుదల నమోదైంది. అక్టోబర్ 16న ఒక్కరోజులో 118 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి' జరిగిందని అధికారులు తెలిపారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల్లోని అన్ని యూనిట్లు గరిష్ఠ సామర్థ్యంతో పనిచేసేలా చూడాలని, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌ను పెంచాలని, ఉత్పత్తిని రోజువారీ సమీక్షిస్తూ లక్ష్య సాధన దిశగా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని భట్టి ఆదేశించారు.

వన్‌టైమ్ సెటిల్మెంట్..

రాష్ట్రంలో మూతపడిన పరిశ్రమలకు విద్యుత్ బకాయిల చెల్లింపుల విషయంలో వన్‌టైమ్ సెటిల్మెంట్ చేసుకునేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని భట్టి సూచించారు.ఈ విధానం ద్వారా అర్హత కలిగిన పరిశ్రమలకు బకాయిల చెల్లింపుల్లో కొంతమేర వెసులుబాటు లభించడంతో పాటు, విద్యుత్ పంపి ణీ సంస్థలకు దీర్ఘకాలిక బకాయిల వసూళ్లకు అవకాశం కలుగుతుందన్నారు. అలాగే సింగరేణి, జెన్‌కో, ట్రాన్స్‌కో తదితర సంస్థలకు వివిధ విభాగాల నుంచి రావాల్సిన బకాయిల వసూలుకు చర్యలు చేపట్టాలని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు సూచించారురాష్ట్ర ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీ ఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి, జెన్కో సీఎండీ హరీశ్, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఆర్పీడిసిఎల్ సీఎండీ ముషారఫ్, సింగరేణి డైరెక్టర్ గౌతం పోట్రు పాల్గొన్నారు.

హైడ్రాపై పోలీస్ అధికారి పాట..

హైదరాబాద్ నగరంపై రూపొందించిన అవగాహన గీతం విడుదల

హైడ్రా రాకతో నగరంలో వచ్చిన మార్పును వివరిస్తూ పాట

ఈ గీతాన్ని ఆలపించిన రాంగోపాల్‌పేట సీఐ బోడసింగి సురేశ్ కుమార్

కమిషనర్ ఏవీ రంగనాథ్ తన పుట్టినరోజున ఈ పాటను ఆవిష్కరించారు

సీఐ సురేశ్ కుమార్ ప్రయత్నాన్ని కమిషనర్ అభినందించిన వైనం

హైదరాబాద్, అక్టోబర్ 22(సామాన్యుడి అస్త్రం)

విధి నిర్వహణలో బాధ్యతగా ఉంటూనే, తనలోని కళతో



సామాజిక చైతన్యానికి పాటుపడుతున్నారు రాంగోపాల్‌పేట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బోడసింగి సురేశ్ కుమార్. హైదరాబాద్ నగరంలో 'హైడ్రా' రాకతో వచ్చిన మార్పును వివరిస్తూ ఆయన ఆలపించిన ఓ ప్రత్యేక గీతాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం ఆవిష్కరించారు. కమిషనర్ రంగనాథ్ జన్మదినం సందర్భంగా ఆయన చేతుల మీదుగా ఈ పాటను విడుదల చేయడం విశేషం.గతంలో హైదరాబాద్ నగరం ఎలా ఉండేది, ఆక్రమణల వల్ల వరదలతో ఎలా మునిగిపోయేది, ప్లాస్టిక్ వ్యర్థాలతో డ్రైనేజీ కాలువలు ఎలా పూడుకుపోయాయో ఈ పాటలో వివరించారు. హైడ్రా వచ్చిన తర్వాత నగరం ఎలా సురక్షితంగా మారిందనే అంశాన్ని సురేశ్ కుమార్ తన గాత్రంతో ఆకట్టుకునేలా ప్రస్తావించారు. సురేశ్ కడారి రాసిన ఈ పాటకు కల్యాణ్ కీస్ సంగీతం అందించారు.ఈ సందర్భంగా కమిషనర్ ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ, సీఐ సురేశ్ కుమార్ ప్రయత్నాన్ని అభినందించారు. విధులను నిర్వర్తిస్తూనే, పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ప్రశంసనీయమని అన్నారు. ఇటీవల గణేశ్ ఉత్సవాల సమయంలో డీజే సౌండ్స్‌పై సురేశ్ కుమార్ పాడిన పాట మంచి అవగాహన కల్పించిందని గుర్తుచేశారు.గతేడాది కూడా కమిషనర్ రంగనాథ్ పుట్టినరోజున వలస బతుకులపై సురేశ్కుమార్ ఓ పాటను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి నగర సమస్యపై తన గళాన్ని వినిపించి అందరి మన్ననలు పొందుతున్నారు.

దత్తన్న 'అలయ్ బలయ్' సామాజిక నినాదం

నాంపల్లి మైదానంలో రాజకీయ నేతల సందడి

నోరూరించే 115 రకాల వంటలతో బంతి భోజనం

సామాజిక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిర్వహణ

'అలయ్ బలయ్' థీమ్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు



హైదరాబాద్ అక్టోబర్ 22 (సామాన్యుడి అస్త్రం)

'నషా ముక్త్ భారత్ నినాదంతో చేపట్టిన ప్రతిష్టాత్మక 'అలయ్.. బలయ్' వేడుకలు వైభవంగా జరిగాయి. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఆయన కుమార్తె విజయ లక్ష్మీశాండేషన్ చైర్‌పర్సన్‌గా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో తెలంగాణ సాంస్కృతిక వైభవం, సామాజిక సమైక్యత ఉట్టిపడేలా వేడుకలు జరిగాయి. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపైకి చేర్చే ఈ వేడుకలు రెండు దశాబ్దాలు పూర్తి చేసుకోవడం ప్రత్యేకత సంతరించుకుంది.యువతను వ్యసనాలకు, మత్తు పదార్థాలకు దూరం చేయడమే లక్ష్యంగా ఈ ఏడాది 'నషా ముక్త్ భారత్' నినాదంతో ఈ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ తదితర పార్టీల ప్రముఖులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తరలివచ్చారు.

ప్రకృతిని కాపాడుకోవాలి: వెంకయ్యనాయుడు

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచించారు. మానవాళి ప్రకృతితో మమేకమై జీవనం సాగించకపోతే భవిష్యత్తులో విపత్తులు తప్పవని హెచ్చరించారు. మనుషుల మధ్య ఆప్యాయతలు, సోదరభావాన్ని పెంపొందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ సెక్యులర్ దేశంలో ఏ మతాన్ని, ఏ పండుగను కూడా తక్కువ చేసి చూడొద్దని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వికసిత్ భారత్ సాధనే మనందరి లక్ష్యం కావాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రే య ఆకాంక్షించారు. అలయ్ బలయ్ అనేది రాజకీయాలకు, ప్రాంతాలతీతమైన ఆత్మీయ వేదిక అని విజయలక్ష్మి పేర్కొన్నారు.

15 వేల మందికి ఆత్మీయ ఆతిథ్యం

అలయ్ బలయ్ అనగానే ముందుగా గుర్తుకొచ్చేది ఘుమఘుమలాడే తెలంగాణ రుచులు. ఈసారి వేడుకల్లో భాగంగా అంచనాలకు తగ్గట్టుగానే 15 వేల మంది అతిథుల కోసం ప్రత్యేకంగా 115 రకాల వంటకాలను సిద్ధం చేశారు. మటన్, చికెన్ బిర్యానీలు, రొయ్యలు, చేపల పులుసులు, నవాబీ కిచెన్ వంటకాలు, అచ్చమైన తెలంగాణ రుచులు, వెజ్ అండ్ నాన్-వెజ్ కూరలు అతిథులకు అందించారు. ప్రతిఏటా దత్తన్న ఆప్యాయత ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందని ఓబీసీ మోర్చా నేత రమేశ్ కొనియాడారు.

ఏపీలోనూ పెట్టు దత్తన్నా: వీహెచ్

కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు వీ హనుమంతరావు (వీహెచ్) తనదైన శైలిలో వ్యాఖ్యలు చేయడం నవ్వులు పూ యించాయి. 'తెలంగాణలో మేం రాజకీయంగా కొట్టుకున్నా, తిట్టుకున్నా పండుగల కు కలుస్తాం. కానీ దత్తన్నా.. ఈ కల్చర్‌ను పక్క రాష్ట్రానికి కూడా తీసుకెళ్లు. కడప, కర్నూలు, అనంతపురం, ఒంగోలు ప్రాంతా ల్లో అలయ్ బలయ్ పెట్టు. అక్కడ గొడవలు పెట్టుకుంటే ఎన్నేళ్లయినా కలవరు. పొదుచుకునే సంస్కృతి ఉంటుంది' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీశాయి.

ప్రధాని మోదీ ప్రశంస

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంలో అలయ్ బలయ్ కృషి అభినందనీయమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో 'అలయ్ బలయ్ దసరా సమ్మేళనం 2026'కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బండారు దత్తాత్రేయకు గురువారం రాసిన లేఖలో ప్రధాని కార్యక్రమం ప్రాముఖ్యతను ప్రశంసించారు. విజయదశమి అనంతరం నిర్వహించే ఆలయ్ బలాయ్ వేడుకలు చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తుచేస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు ప్రజలను ఒకచోట చేర్చి, సమాజంలో ఆప్యాయత, సోదరభావజాలాన్ని మరింత బలో పేతం చేస్తాయని తెలిపారు. తెలంగాణ జానపద కళాకారుల ప్రతిభకు మంచి వేదిక అని పేర్కొన్నారు. సంప్రదాయ వంటకాలు, సంగీతం, నృత్యం, ఇతర కళారూపాల ద్వారా తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని సంవత్సరాలుగా ఈ సంప్రదా యాన్ని కొనసాగిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ ఏడాది 'నషా ముక్త్ భారత్ వికసిత్ భారత్ 2047' అనే థీమ్‌తో నిర్వహించడంపై ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. అలయ్ బలయ్ నిర్వహిస్తున్న బం డారు దత్తాత్రేయతో పాటు ఈ కార్యక్రమం తో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు

కొడంగల్‌లో సీఎం దసరా సంబురాలు



స్థానిక నాయకులు, ప్రజలతో ఆత్మీయ భేటీ

ఆత్మీయంగా పలకరించిన సీఎం

వేంకటేశ్వర స్వామి ఆలయ పనుల పరిశీలన

హకింపేట ఎడ్యుకేషన్‌పై ఏరియల్ సర్వే

కొడంగల్, అక్టోబర్ 22(సామాన్యుడి అస్త్రం)

విజయదశమిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి(గురువారం తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో పర్యటించారు. కొడంగల్‌లోని తన నివాసంలో స్థాని క ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు, ప్రజలు ముఖ్యమంత్రికి దసరా శుభాకాంక్షలు తెలపగా, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.పర్యటనలో భాగంగా కొడంగల్‌లో 'పేదల తిరుపతి'గా ప్రసిద్ధి చెందిన శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఆలయాన్ని అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. అంతకుముందు బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం హకింపేట ఎడ్యుకేషన్ హబ్ పనుల పురోగతిని హెలికాప్టర్ ద్వారా గగనతలం నుంచే సమీక్షించారు. ఎడ్యుకేషన్ హబ్ చుట్టూ మూడు రౌండ్లు ఏరియల్ సర్వే నిర్వహించి, పనుల ప్రగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా పనులన్నీ పూర్తి చేసి, ప్రాజెక్టును అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ప్రతి రోజూ పనులను పర్యవేక్షిస్తూ, లక్ష్యానికి అనుగుణంగా నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని వారికి సూచించారు. సమయం తక్కువగా ఉన్నప్పటికీ అభివృద్ధి పనుల పర్యవేక్షణలో ముఖ్యమంత్రి ఏమాత్రం రాజీ పడలేదు.

వరంగల్ కోట అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్.. రూ. 382 కోట్లు మంజూరు

వరంగల్ కోట అభివృద్ధికి ప్రభుత్వ పరిపాలన అనుమతులు

మొత్తం రూ. 382 కోట్ల విలువైన పనులకు గ్రీన్ సిగ్నల్

వేయి స్తంభాల గుడి, బస్ టెర్మినల్ వంటి పనులకు ఆమోదం

ప్రపంచ బ్యాంకు నిధులతో 'కుడా' ఆధ్వర్యంలో పనుల నిర్వహణ

చారిత్రక ప్రదేశాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

హైదరాబాద్, అక్టోబర్ 22(సామాన్యుడి అస్త్రం)



కాకతీయ వైభవానికి ప్రతీకగా నిలిచిన వరంగల్ కోట అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఖిల్లా వరంగల్‌తో పాటు హనుమకొండ నగరంలోని కీలక ప్రాంతాల్లో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ. 382 కోట్ల కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిధులతో ఖిల్లా వరంగల్ పునరుద్ధరణ, సెంట్రల్ ప్లాజా నిర్మాణం, బస్ టెర్మినల్, వేయి స్తంభాల ఆలయం పరిసరాల అభివృద్ధి, మ్యూజికల్ గార్డెన్ వంటి కీలక ప్రాజెక్టులను చేపట్టనున్నారు. ఈ పనులన్నింటినీ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) పర్యవేక్షణలో నిర్వహించనుండగా, ప్రాజెక్టుల అమలుకు ప్రపంచ బ్యాంకు నిధులను వినియోగించనున్నారు.వరంగల్ ప్రాంతంలోని చారిత్రక కట్టడాలు పరిరక్షణతో పాటు మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే విస్తృత ప్రయత్నాల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పర్యాటక రంగంలో వరంగల్ నగరానికి మరింత గుర్తింపు లభించడంతో పాటు, నగర రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని అధికారులు భావిస్తున్నారు.

ప్రకృతితో ఘర్షణ వద్దు.. విపత్తులను తప్పించలేం: 'అలయ్ బలయ్'లో వెంకయ్యనాయుడు



హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన అలయ్ బలయ్ వేడుకలు

ప్రకృతితో మమేకమై జీవించాలని సూచించిన వెంకయ్యనాయుడు

రాజకీయాలకు అతీతంగా హాజరైన వివిధ పార్టీల నేతలు

'నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్' ఇతివృత్తంతో కార్యక్రమం

ఐక్యతను చాటిన సాంస్కృతిక సమ్మేళనమని వక్తుల ప్రశంస

హైదరాబాద్, అక్టోబర్ 22,(సామాన్యుడి అస్త్రం)

ప్రకృతితో సామరస్యంగా జీవించడం అత్యంత ఆవశ్యకమని, ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాదని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే గొప్ప వేదిక 'అలయ్ బలయ్' అని ఆయన కొనియాడారు.ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సారథ్యంలో ఈ సాంస్కృతిక సమ్మేళనం జరుగుతోంది. ఈ వేడుకలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం సహా పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొని సమైక్యతను చాటారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, లౌకిక దేశంలో ఏ మతాన్ని, పండుగను తక్కువ చేసి చూడకూడదని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్' సాధనను దేశ ప్రజలందరూ తమ ఉమ్మడి జాతీయ లక్ష్యంగా మలుచుకోవాలని బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. కులమతాలకు, రాజకీయాలకు, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అలయ్ బలయ్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్, దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి తెలిపారు.'నషా ముక్త్ భారత్ - వికసిత్ భారత్' (మత్తుపదార్థాల రహిత - అభివృద్ధి చెందిన భారతదేశం) అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆహూతులను అలరించాయి.

మీ వాహనానికి 15 ఏళ్లు నిండాయా? వెంటనే ఈ పని పూర్తి చేయండి!

తెలంగాణలో పాత వాహనాలకు గ్రీన్ ట్యాక్స్, ఆర్‌సీ రెన్యువల్ తప్పనిసరి

15 ఏళ్లు దాటిన ప్రైవేట్, 7 ఏళ్లు దాటిన కమర్షియల్ వాహనాలకు ఈ నిబంధన

గడువు ముగిసిన వాహనాలకు ఇన్సూరెన్స్, అమ్మకాలు సాధ్యం కావు

వాహనం వయసును బట్టి రూ.3,400 నుంచి రూ.15,600 వరకు ఖర్చు

ఎల్పీజీ, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ వాహనాలకు గ్రీన్ ట్యాక్స్ నుంచి మినహాయింపు

హైదరాబాద్, అక్టోబర్ 22,(సామాన్యుడి అస్త్రం)

తెలంగాణలో పాత వాహనాలను వినియోగిస్తున్న యజమానులకు రాష్ట్ర రవాణా శాఖ కీలక సూచనలు చేసింది. రిజిస్ట్రేషన్ గడువు ముగిసిన వాహనాలు రోడ్లపై చట్టబద్ధంగా తిరగాలంటే తప్పనిసరిగా గ్రీన్ ట్యాక్స్ చెల్లించి, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సీ) పునరుద్ధరించుకోవాలని స్పష్టం చేసింది. సాధారణంగా ప్రైవేట్ వాహనాలకు తొలి 15 ఏళ్ల వరకు, వాణిజ్య వాహనాలకు 7 ఏళ్ల వరకు ఆర్‌సీ చెల్లుబాటు ఉంటుంది. ఆ తర్వాత ప్రతి ఐదేళ్లకు ఒకసారి దానిని పునరుద్ధరించుకోవడం తప్పనిసరి.ఆర్‌సీ గడువు ముగిసిన వాహనాలకు ఇన్సూరెన్స్ వర్తించదు. అంతేకాకుండా, అటువంటి వాహనాలను విక్రయించడం లేదా ఇతర వ్యక్తుల పేరు మీదకు బదిలీ చేయడం సాధ్యపడదు. చట్టప్రకారం గడువు తీరిన వాహనాలను రోడ్లపై నడపడం నిబంధనలకు విరుద్ధం. కాబట్టి, యజమానులు ముందుగా గ్రీన్ ట్యాక్స్ చెల్లించి, వాహన ఫిట్‌నెస్‌ను తనిఖీ చేయించుకున్న తర్వాతే ఆర్‌సీ పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.వాహన యజమానులు రవాణా శాఖ అధికారిక పోర్టల్ ద్వారా లేదా మొబైల్‌కు వచ్చే ఎస్ఎంఎస్ లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో గ్రీన్ ట్యాక్స్ చెల్లించవచ్చు. ఇందుకోసం వాహనం రిజిస్ట్రేషన్ నంబర్, ఛాసిస్ నంబర్‌లోని చివరి ఐదు అంకెలు, యజమాని వ్యక్తిగత వివరాలను నమోదు చేయాలి. చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యాక రసీదును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



ప్రొటోకాల్ లేకుండా నేరుగా చంద్రబాబు నివాసానికి పవన్.. పరిషత్ పోరుపై కీలక మంతనాలు!

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో హుటాహుటిన భేటీ
ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వ్యూహంపై ఇరువురు నేతల చర్చ
కూటమిలో సీట్ల సర్దుబాటు, నామినేషన్లపై కీలక నిర్ణయాలు
వైసీపీ ఎత్తుగడలను తిప్పికొట్టేందుకు ఉమ్మడి కార్యాచరణ



అమరావతి, అక్టోబర్22(సామాన్యుడి అస్త్రం)

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఊహించని, ఆసక్తికరమైన సన్నివేశం చోటుచేసుకుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎలాంటి అధికారిక హంగు ఆర్భాటాలు లేకుండా అత్యంత సాధారణ వ్యక్తిలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి చేరుకున్నారు. సైరన్ మోగించే కాన్వాయ్ గానీ, భద్రతా సిబ్బంది గానీ లేకుండా ఆయన నేరుగా సీఎం ఇంటికి వెళ్లడం అందరినీ ఆశ్చర్యపరిచింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన కొన్ని గంటల్లోనే ఈ భేటీ జరగడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు వేయలేకపోయిన వారికి మరో 48 గంటల సమయం ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) సుప్రీంకోర్టు సూచించడమే ఈ ఆకస్మిక సమావేశానికి ప్రధాన కారణం. ఈ ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రంలో 19 మున్సిపాలిటీలతో పాటు జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశంపై చంద్రబాబు, పవన్ లోతుగా చర్చించారు. న్యాయస్థానం ఆదేశాలను అమలు చేస్తూనే, ఈ పరిణామాన్ని అవకాశంగా తీసుకుని వైసీపీ చేసే రాజకీయ ప్రచారాన్ని ఎలా తిప్పికొట్టాలనే దానిపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది.ఈ భేటీలో ముఖ్యంగా పరిషత్ ఎన్నికలే ప్రధాన అజెండాగా నిలిచాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి అభ్యర్థుల మధ్య సీట్ల సర్దుబాటు, నామినేషన్ల ప్రక్రియలో అనుసరించాల్సిన వ్యూహాలపై వారు ఒక అవగాహనకు వచ్చారు. గతంలో మున్సిపల్ ఎన్నికల సమయంలో వైసీపీ సృష్టించిన నాటకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి అలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పక్కా ప్రణాళికతో నామినేషన్ల ఘట్టాన్ని పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించి, గ్రామ స్థాయిలో కూటమి ఓటు బ్యాంకును పటిష్ఠం చేసుకుంటూ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ఉమ్మడి కార్యాచరణను ఖరారు చేశారు.డిప్యూటీ సీఎం హోదాలో ఉన్నప్పటికీ పవన్ కళ్యాణ్ కేవలం పార్టీ పనుల కోసమే ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి వచ్చారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. క్లిష్టమైన రాజకీయ పరిస్థితుల్లో అధికారిక హంగుల కన్నా, పక్కా వ్యూహంతో ముందుకు సాగడమే ముఖ్యమనే బలమైన సందేశాన్ని ఈ చర్య ద్వారా పవన్ తన శ్రేణులకు పంపించారు. ఈ భేటీ ద్వారా పరిషత్ ఎన్నికల్లో వైసీపీ ఎత్తుగడలను సమర్థంగా ఎదుర్కొనేందుకు కూటమి సిద్ధంగా ఉందని చంద్రబాబు, పవన్ స్పష్టం చేశారు. రానున్న 48 గంటల్లో ఎస్ఈసీ తీసుకునే నిర్ణయం, తదుపరి పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకం కానున్నాయి.

కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, లోకేశ్





దేశ భద్రత, ఐక్యత కోసం షా కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడిన సీఎం
అమిత్ షాకు బర్త్‌డే విషెస్ తెలిపిన రాష్ట్ర మంత్రి నారా లోకేశ్
ఏపీకి అందిస్తున్న మద్దతుకు ధన్యవాదాలు చెప్పిన లోకేశ్

అమరావతి, అక్టోబర్22(సామాన్యుడి అస్త్రం)

కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా జన్మదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ భద్రత, అఖండత కోసం అమిత్ షా చేస్తున్న విశేష కృషిని ఈ సందర్భంగా వారు కొనియాడారు.ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "అమిత్ షా గారి సమర్థవంతమైన నాయకత్వం, దేశ రక్షణ కోసం ఆయన పడుతున్న అలుపెరుగని తపన అందరికీ స్ఫూర్తిదాయకం. దేశ భద్రత, ఐక్యత పట్ల మీకున్న అంకితభావం ఎంతో ప్రశంసనీయం" అని పేర్కొన్నారు. అమిత్ షా నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, దేశానికి మరెన్నో ఏళ్ల పాటు సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు.రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సైతం అమిత్ షాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "దేశాన్ని సురక్షితంగా ఉంచాలన్న మీ దృఢ సంకల్పం, సమైక్య భారతం కోసం మీరు చేస్తున్న నిరంతర కృషి లక్షలాది మందికి ప్రేరణగా నిలుస్తోంది" అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ఇక్కడి ప్రజలకు అమిత్ షా అందిస్తున్న అండదండలకు లోకేశ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, దేశ సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఏపీ సీఎస్ సాయిప్రసాద్ పదవీకాలం పొడిగింపు..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ పదవీకాలాన్ని పొడిగించిన కేంద్రం
రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆరు నెలల పాటు సర్వీస్ పొడిగింపు
2027 మే 31వ తేదీ వరకు సీఎస్‌గా కొనసాగనున్న సాయి ప్రసాద్
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం
కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ

అమరావతి, అక్టోబర్22(సామాన్యుడి అస్త్రం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి. సాయిప్రసాద్ పదవీకాలాన్ని కేంద్ర ప్రభుత్వం మరో ఆరు నెలల పాటు పొడిగించింది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన 2027 మే 31వ తేదీ వరకు ఇదే హోదాలో కొనసాగనున్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పరిపాలనా సౌలభ్యం కోసం సీఎస్ పదవీకాలాన్ని పొడిగించాలని చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం సానుకూలంగా స్పందించింది.1991 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన గోపీకృష్ణ సాయిప్రసాద్ ఈ ఏడాది నవంబర్ 30న పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే, రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిపాలనాపరమైన అవసరాలు, ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను దృష్టిలో ఉంచుకుని ఆయన సేవలను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది.



ఈ క్రమంలో సెప్టెంబర్ 29న కేంద్రానికి ప్రత్యేకంగా ప్రతిపాదనలు పంపింది.ఈ ప్రతిపాదనలను పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం, ఆల్ ఇండియా సర్వీసెస్ నిబంధనలకు అనుగుణంగా ప్రత్యేక మినహాయింపులు ఇచ్చింది. డెత్-కమ్-రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూల్స్, 1958లోని రూల్ 16(1)కి సడలింపునిస్తూ, క్యాడర్ రూల్స్, 1960లోని రూల్ 3 ప్రకారం ఈ పొడిగింపును మంజూరు చేసింది. డిసెంబర్ 1, 2026 నుంచి మే 31, 2027 వరకు ఆయన పదవీకాలాన్ని పొడిగిస్తున్నట్లు కేంద్ర అండర్ సెక్రటరీ రాజేశ్ కుమార్ యాదవ్ సంతకంతో ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ ఉత్తర్వుల కాపీలను ప్రధానమంత్రి కార్యాలయం , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయం సహా సంబంధిత శాఖలకు పంపించారు.ఈ నిర్ణయంతో, కీలకమైన స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పరిపాలనలో అనుభవజ్ఞుడైన అధికారి కొనసాగేందుకు మార్గం సుగమమైంది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి సాయి ప్రసాద్ నాయకత్వం అందించడం ద్వారా పరిపాలనలో స్థిరత్వం, కొనసాగింపు ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

స్థానిక ఎన్నికలు ఆపేందుకు వైసీపీ హింసాత్మక కుట్ర: పట్టాభిరామ్



స్థానిక ఎన్నికలను హింసతో అడ్డుకోవాలని వైసీపీ కుట్ర
ఎన్నికలు ఆగితే రాష్ట్రానికి రూ.12,500 కోట్ల నిధులు నష్టం
పక్క రాష్ట్రాల నుంచి కిరాయి గూండాలను రప్పించి అరాచకాలు
సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరిస్తూ వైసీపీ తప్పుడు ప్రచారం
నామినేషన్ల గణాంకాలు బయటపెట్టి వైసీపీ ఆరోపణలను తిప్పికొట్టిన పట్టాభి

అమరావతి, అక్టోబర్22(సామాన్యుడి అస్త్రం)


రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను హింసతో అడ్డుకోవాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని, అందుకే దాడులు, అరాచకాలకు పాల్పడుతోందని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రంగా ఆరోపించారు. సకాలంలో ఎన్నికలు పూర్తి చేయకపోతే 16వ ఆర్థిక సంఘం నుంచి రాష్ట్రానికి రావాల్సిన రూ.12,500 కోట్ల నిధులు శాశ్వతంగా నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారుసీఎం చంద్రబాబు కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, దానిని అడ్డుకునేందుకు వైసీపీ యత్నిస్తోందని పట్టాభిరామ్ విమర్శించారు. "పంజాబ్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి కిరాయి గూండాలను, షార్ప్ షూటర్లను రప్పించి పుంగనూరు, కడప, రాయచోటి వంటి ప్రాంతాల్లో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. చిత్తూరులో వాకర్ సాయంతో నామినేషన్ వేయడానికి వచ్చిన వృద్ధురాలిపై దాడి చేసి పత్రాలు లాక్కోవడం వైసీపీ రాక్షసత్వానికి నిదర్శనం" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం నామినేషన్లు అడ్డుకుంటోందని వైసీపీ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, గణాంకాలే దీనికి నిదర్శనమని పట్టాభిరామ్ అన్నారు. "ఎంపీటీసీ ఎన్నికల్లో తొలిరోజే వైసీపీ తరఫున 1,918 నామినేషన్లు పడ్డాయి. జెడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ (128) కన్నా ఎక్కువగా వైసీపీ (192) నామినేషన్లు దాఖలు చేసింది. మేమే అడ్డుకుంటే ఇన్ని నామినేషన్లు ఎలా వేశారు?" అని ఆయన ప్రశ్నించారు. 2020-21లో వైసీపీ పాలనలో 25% ఎంపీటీసీ, 20% జెడ్పీటీసీ స్థానాలను బలవంతంగా ఏకగ్రీవం చేశారని, తన ప్రాణాలకు రక్షణ కావాలని నాటి ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ కేంద్రానికి లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.సుప్రీంకోర్టు ఆదేశాలను సైతం వక్రీకరిస్తూ ఎన్నికలు వాయిదా పడ్డాయని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని పట్టాభిరామ్ మండిపడ్డారు. పిటిషనర్ల వినతిని పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాలని మాత్రమే ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించిందని, ఆ ఆర్డర్ కాపీని ఆయన మీడియాకు చూపించారు. ఈసీ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం గౌరవిస్తుందని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరిస్తూ, "పీకలు కోస్తాం" అంటూ బెదిరించిన వైసీపీ నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డిపై ఈసీకి ఫిర్యాదు చేశామన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి గొడ్డలి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ.. 6 గంటల్లోనే శ్రీవారి సర్వదర్శనం

తిరుమలలో గణనీయంగా తగ్గిన భక్తుల రద్దీ
ప్రస్తుతం 12 కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులు
సర్వదర్శనం 6 గంటల్లో పూర్తి
బుధవారం శ్రీవారిని దర్శించుకున్న 73 వేల మంది భక్తులు
హుండీ ద్వారా రూ. 2.66 కోట్ల ఆదాయం

అమరావతి, అక్టోబర్22(సామాన్యుడి అస్త్రం)

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమల క్షేత్రంలో భక్తుల రద్దీ గణనీయంగా తగ్గింది. గత కొన్ని రోజులుగా కొనసాగిన రద్దీకి భిన్నంగా, ప్రస్తుతం కొండపై ప్రశాంత వాతావరణం నెలకొంది. దీంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా శ్రీవారిని దర్శించుకుంటున్నారు.గురువారం ఉదయం నాటికి భక్తులు కేవలం 12 కంపార్ట్‌మెంట్లలో మాత్రమే శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. సాధారణంగా వారాంతాల్లో, పర్వదినాల్లో కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోయి, వెలుపల కిలోమీటర్ల మేర క్యూలైన్లు కనిపిస్తాయి. అయితే, ప్రస్తుతం రద్దీ తక్కువగా ఉండటంతో భక్తులకు నిరీక్షణ సమయం బాగా తగ్గింది. టైమ్‌స్లాట్ (నూణ) టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి సుమారు 6 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు.ఇక బుధవారం (అక్టోబర్ 21) నాడు శ్రీవారిని దర్శించుకున్న భక్తుల వివరాలను టీటీడీ విడుదల చేసింది. నిన్న ఒక్కరోజే 73,226 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 24,754 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు హుండీలో సమర్పించిన కానుకల ద్వారా రూ. 2.66 కోట్ల ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా, నిన్న ఒక్కరోజే 3.63 లక్షల లడ్డూలను విక్రయించగా, 1.58 లక్షల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో 2,217 మందికి వైద్య సేవలు అందించినట్లు టీటీడీ పేర్కొంది.



ఆర్థిక సంక్షోభంలో అండగా నిలిచారు: భారత్‌కు శ్రీలంక మంత్రి ధన్యవాదాలు



ఆర్థిక సంక్షోభంలో ఆదుకున్న భారత్‌కు శ్రీలంక మంత్రి కృతజ్ఞతలు
2022 నాటి కష్టాల నుంచి పూర్తిగా బయటపడ్డామని వెల్లడి
భవిష్యత్తులో రుణాల చెల్లింపుపై ఎలాంటి రిస్క్ లేదని ధీమా
వృద్ధి కోసం 1990ల నాటి భారత సంస్కరణలను ఆదర్శంగా తీసుకుంటామని ప్రకటన
నిలిచిపోయిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను తిరిగి ప్రారంభిస్తున్నామని వెల్లడి

న్యూఢిల్లీ,అక్టోబర్22,(సామాన్యుడి అస్త్రం)

తమ దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న తరుణంలో అండగా నిలిచిన భారత ప్రభుత్వానికి, భారత ప్రజలకు శ్రీలంక ప్రభుత్వం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. న్యూఢిల్లీలో జరిగిన ఒక సదస్సులో పాల్గొన్న శ్రీలంక పరిశ్రమలు, వ్యవస్థాపక అభివృద్ధి శాఖ డిప్యూటీ మంత్రి చతురంగ అబేసింఘే ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో భారత్ తమకు వెన్నెముకగా నిలిచిందని ఆయన కొనియాడారు.2022లో శ్రీలంకను చుట్టుముట్టిన తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని అబేసింఘే ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో ఇంధనం, నిత్యావసరాల తీవ్ర కొరతతో పాటు ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటడం, విదేశీ మారక ద్రవ్య నిల్వలు అడుగంటడంతో దేశం అల్లకల్లోల స్థితిని ఎదుర్కొందని వివరించారు. "ఆ కష్టకాలంలో మాకు తోడుగా నిలిచిన భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా ధన్యవాదాలు. మీరు అందించిన ఆర్థిక సహాయం సంక్షోభం నుంచి గట్టెక్కడానికి మాకు ఎంతగానో దోహదపడింది" అని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం శ్రీలంక సంక్షోభం నుంచి పూర్తిగా కోలుకుందని, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అబేసింఘే తెలిపారు. రుణాల పునర్‌వ్యవస్థీకరణతో పాటు భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కీలక సంస్కరణలు ప్రవేశపెట్టామని వివరించారు. భవిష్యత్తులో రుణ చెల్లింపుల విషయంలో ఎటువంటి రిస్క్ ఉండదని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.ఇకపై దేశాన్ని స్థిరత్వం నుంచి వృద్ధి పథం వైపు నడిపిస్తామని, ఇందులో మౌలిక సదుపాయాల అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి వెల్లడించారు. 1990లలో భారత్ క్రమంగా తన మార్కెట్లను తెరిచిన విధానం తమకు ఒక ఆదర్శమని అభిప్రాయపడ్డారు. పారా-టారిఫ్‌లను తొలగించడం, మరిన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం వంటి చర్యలతో వృద్ధిని సాధిస్తామని చెప్పారు. 2019 నుంచి నిలిచిపోయిన అనేక ప్రాజెక్టులను ఇప్పుడు తిరిగి ప్రారంభిస్తున్నామని, రాబోయే 3 నుంచి 5 ఏళ్లలో పారిశ్రామిక, ఆర్థిక మార్పుల కోసం ఇతర దేశాలతో భాగస్వామ్యానికి సిద్ధంగా ఉన్నామని అబేసింఘే స్పష్టం చేశారు.

సీజేపీ నేతలకు పోలీసుల సమన్లు.. విడుదలైన మరుసటిరోజే మళ్లీ విచారణకు!

సీజేపీ నేతలు ముగ్గురికి ఢిల్లీ పోలీసులు సమన్ల జారీ
గురువారం మధ్యాహ్నం 12 గంటలకు విచారణ
అక్టోబరు 13న జంతర్ మంతర్ నిరసనపై కేసు
దాస్, రంకా వారం రోజుల కస్టడీ తర్వాత విడుదల
కేసుల దర్యాప్తును క్రైమ్ బ్రాంచ్‌కు బదిలీ

న్యూఢిల్లీ,అక్టోబర్22,(సామాన్యుడి అస్త్రం)

జంతర్ మంతర్ నిరసన కేసులో సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా, అజింక్య షిండేలకు ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేశారు. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు రాజౌరీ గార్డెన్‌లోని క్రైమ్ బ్రాంచ్ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. వారం రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీలో ఉండి బుధవారం విడుదలైన దాస్, రంకాలకు తాజాగా సమన్లు రావడం గమనార్హం.అక్టోబరు 13న జంతర్ మంతర్‌లోకి అనుమతి లేకుండా ప్రవేశించి నిరసన తెలిపిన కేసులో ఈ చర్యలు తీసుకున్నారు. దాస్, రంకా, షిండేతో పాటు మరో 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. షిండే బెయిల్ బాండ్‌పై విడుదల కాగా, దాస్, రంకా మాత్రం వారం రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ కేసుల దర్యాప్తును ఢిల్లీ పోలీసులు ఈ వారం క్రైమ్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు.ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో అక్రమాలు జరుగుతున్నాయంటూ సీజేపీ నేతలు నిరసన చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.బుధవారం ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ రీతూ రాజ్ ఆదేశాలతో దాస్, రంకా విడుదలయ్యారు. విచారణ పూర్తయ్యే వరకు ఒక్కొక్కరు రూ.50 వేల వ్యక్తిగత బాండ్, ష్యూరిటీ బాండ్ సమర్పించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించబోమని, చట్టప్రకారం జంతర్ మంతర్ నిరసన ప్రదేశంగా గుర్తింపు పొందే వరకు అక్కడ నిరసనలకు పిలుపునివ్వబోమని లిఖితపూర్వక హామీ ఇచ్చారు.



మరో 30 ఏళ్లు మీకు అధికారం రాదు..
రాహుల్‌పై అమిత్ షా ఫైర్

నిరసనల వేళ విదేశీ పర్యటనకు వెళ్లిన రాహుల్‌పై అమిత్ షా తీవ్ర విమర్శలు
మరో 30 ఏళ్ల పాటు కాంగ్రెస్‌కు అధికారం దక్కదని జోస్యం
రాహుల్ విదేశీ పర్యటనలపై బీజేపీ నేతల వరుస ఆరోపణలు
జార్జ్ సోరోస్ నుంచి క్లాసులు తీసుకునేందుకే రాహుల్ విదేశాలకు వెళ్లారన్న సంబిత్ పాత్రా
నిరసనలు కాదు.. గెలిచిన చోట ప్రణాళికలు చూపాలని విపక్షాలకు షా హితవు


హైదరాబాద్, అక్టోబర్ 22(సామాన్యుడి అస్త్రం)





ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉండగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆయనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మరో మూడు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని జోస్యం చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై ఇండియా కూటమి దేశవ్యాప్త నిరసనలు చేపట్టిన తరుణంలో రాహుల్ విదేశాల్లో ఉండటాన్ని బీజేపీ లక్ష్యంగా చేసుకుంది.ఢిల్లీలో యమునా నది ప్రక్షాళనకు సంబంధించిన రూ.8,941 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం అమిత్ షా ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.
నేను మాట్లాడేది మీకు వినబడదని నాకు తెలుసు, మీరు ఎక్కడో విదేశాల్లో కూర్చున్నారు. ఎందుకు వెళ్లారో కూడా చెప్పరు, అది మీ వ్యక్తిగత విషయం.. కానీ ఢిల్లీకి తిరిగి వచ్చాక నా మాట వినండి, మరో 30 ఏళ్ల పాటు మీ వంతు రాదు" అని అమిత్ షా చురకలంటించారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వియత్నాంలో ఉన్నట్లు సమాచారం.ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, దీనిలో జ్ఞానేశ్ కుమార్ పాత్ర ఉందని ఆరోపిస్తూ ఇండియా కూటమి పార్టీలు ఆందోళనలు చేస్తున్న సమయంలో రాహుల్ విదేశీ పర్యటనకు వెళ్లడంపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీలో నిరసనల్లో అబద్ధాలు చెప్పి అలసిపోయి, రాహుల్ విహారయాత్రకు వెళ్లారని బీజేపీ ఎద్దేవా చేసింది. ఆయన వియత్నాం విమానంలో ఉన్నట్లుగా చెబుతున్న ఒక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేస్తూ.. "రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వెనుక ఉన్న అజెండా ఏమిటి?" అని ప్రశ్నించింది.ఇదే అంశంపై బీజేపీ నేత సంబిత్ పాత్రా మాట్లాడుతూ.. పాలన మార్పునకు కుట్ర పన్నుతున్నారని, జార్జ్ సోరోస్ నుంచి క్లాసులు తీసుకోవడానికే రాహుల్ విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కాంగ్రెస్ నేత విరామం కోసం విదేశాలకు వెళుతున్నారా? లేక తన అరాచక సహాయకారులను కలవడానికి వెళుతున్నారా? అని మరో బీజేపీ నేత ప్రదీప్ భండారీ ప్రశ్నించారు.ఈ సందర్భంగా విపక్షాల ఓట్ల దొంగతనం ఆరోపణలను కూడా అమిత్ షా తిప్పికొట్టారు. చాలా రాష్ట్రాల్లో దశాబ్దాలుగా ప్రతిపక్షాలు అధికారంలో లేకుండా పోయాయని గుర్తుచేశారు. "నిరసనలు, ప్రదర్శనలతో ఏమీ సాధించలేరు. మీరు ఎక్కడైతే ఎన్నికయ్యారో అక్కడ ప్రజల కోసం ప్రణాళికలు తీసుకురండి" అని విపక్షాలకు హితవు పలికారు.

ఇన్‌స్టాగ్రామ్‌లోకి సోనియా గాంధీ ఎంట్రీ..



తన కొత్త పుస్తకం తొలి కాపీని పంచుకున్న సోనియా
ప్రేమ, బాధ్యత, నష్టాలు, తనకంటూ ఓ స్థానం వెతుక్కున్న ప్రయాణం అని వ్యాఖ్య



పుస్తకంలో రాజీవ్ గాంధీతో పరిచయం, వివాహం ప్రస్తావన
నవంబరు 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల

న్యూఢిల్లీ,అక్టోబర్22,(సామాన్యుడి అస్త్రం)

కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తొలిసారి ఇన్‌స్టాగ్రామ్‌లో అడుగుపెట్టారు. తన రాబోయే పుస్తకం 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' అభిమానులతో పంచుకున్నారు. ప్రేమ, బాధ్యత, నష్టాలు, తనకంటూ ఓ స్థానం వెతుక్కున్న ప్రయాణం ఇందులో ఉంటుందని వెల్లడించారు. ఈ పుస్తకం నవంబరు 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.544 పేజీల ఈ పుస్తకంలో సోనియా తన వ్యక్తిగత జీవితంలోని కీలక ఘట్టాలను వివరించనున్నారు. 1965లో ఇంగ్లాండ్‌లోని కేంబ్రిడ్జ్‌లో విద్యార్థినిగా ఉన్నప్పుడు రాజీవ్ గాంధీని కలుసుకోవడంతో ఈ కథ మొదలవుతుంది. 1968లో వీరి వివాహం జరిగింది. అనంతరం సోనియా భారత్‌కు వచ్చి కొత్త జీవితాన్ని ప్రారంభించారు.ఇటలీలో గడిపిన రోజులు, నెహ్రూ-గాంధీ కుటుంబంలోకి అడుగుపెట్టడం, అత్త ఇందిరా గాంధీతో పరిచయం, భారతీయ జీవనశైలికి అలవాటు పడిన తీరును ఈ పుస్తకంలో ప్రస్తావించారు.

'టైగర్' ఫైరింగ్ కేసులో కీలక విషయాలు..

టైగర్ ష్రాఫ్ ఫైరింగ్ కేసులో ముగ్గురు షూటర్లను ముంబైకి తరలించిన పోలీసులు
ఉపయోగించిన రెండు ఫ్యాక్టరీ మేడ్ తుపాకులు ఇంకా లభ్యం కాలేదని వెల్లడి
సోషల్ మీడియా ద్వారా టైగర్ కదలికలను పర్యవేక్షించి దాడికి ప్రణాళిక
ఇద్దరు మహిళలు సహా లాజిస్టిక్స్ అందించిన మరో ఐదుగురి అరెస్ట్

న్యూఢిల్లీ,అక్టోబర్22,(సామాన్యుడి అస్త్రం)



బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్‌పై కాల్పుల ఘటన కేసులో దర్యాప్తు వేగవంతమైంది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న ముగ్గురు షూటర్లను రాజస్థాన్‌లోని కోటా నుంచి ముంబైకి తరలించారు. నిందితులైన ఫూల్ సింగ్ (18), రెహాన్ అన్సారీ (18), రితిక్ కుమార్ అలియాస్ రోషన్ (22)లను బుధవారం ముంబైకి తీసుకొచ్చి, కోర్టులో హాజరుపర్చగా వారికి అక్టోబర్ 31 వరకు పోలీస్ కస్టడీ విధించారు. కాల్పులకు ఉపయోగించిన రెండు ఫ్యాక్టరీ మేడ్ తుపాకులు ఇంకా లభ్యం కాలేదని, వాటి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.ఈ కేసులో నిందితులు నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లను ధ్వంసం చేశారని పోలీసులు కోర్టుకు వివరించారు. దీంతో సోషల్ మీడియా యాప్‌ల ద్వారా వారి కమ్యూనికేషన్లను పునరుద్ధరించడంపై దర్యాప్తు బృందాలు దృష్టి సారించాయి. షూటర్లకు, హ్యాండ్లర్‌గా భావిస్తున్న శుభమ్ లోంకర్‌కు మధ్య జరిగిన సంభాషణలను అధికారులు పరిశీలిస్తున్నారు.షూటర్లతో పాటు వారికి లాజిస్టిక్స్ అందించిన వారికి కలిపి సుమారు రూ.2 లక్షల వరకు చెల్లింపులు జరిగాయని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజ్ తిలక్ రోషన్ తెలిపారు. ఈ మొత్తంలో రూ.25,000తో సెకండ్ హ్యాండ్ బైక్ కొనుగోలు చేయగా, రూ.37,000 రెహాన్ అన్సారీ ఖాతాకు బదిలీ అయ్యిందని చెప్పారు. నగదు రూపంలో జరిగిన చెల్లింపులు, యూపీఐ లావాదేవీలపై కూడా ఆరా తీస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రాథమిక విచారణ ప్రకారం, అనిల్ పండిట్ అనే వ్యక్తి సమీర్‌ను సంప్రదించగా, అతడు రెహాన్ అన్సారీని సంప్రదించాడు. కాల్పుల కోసం ఫూల్ సింగ్, రితిక్ కుమార్‌లను అన్సారీనే రంగంలోకి దించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆయుధాలు సరఫరా చేయడం, రవాణా చేయడం, లాజిస్టిక్స్ అందించడం వంటి ఆరోపణలపై రాధ, బబిత అనే ఇద్దరు మహిళలతో సహా మరో ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితులు సోషల్ మీడియా పోస్టులు, రీల్స్ ద్వారా టైగర్ ష్రాఫ్ కదలికలను నిరంతరం పర్యవేక్షించారని పోలీసుల దర్యాప్తులో తేలింది. జుహులోని ప్లేగ్రౌండ్ వద్ద సుమారు 10 రోజుల పాటు రెక్కీ నిర్వహించారు.

చర్మంపై మొటిమలు, దద్దుర్లా..? అసలు కారణాలు ఇవే!

హార్మోన్ల ప్రభావంతో సెబమ్ అధికంగా ఉత్పత్తి కావడమే మొటిమలకు ప్రధాన కారణం
అలర్జీ కారకాలకు రోగనిరోధక వ్యవస్థ అతిగా స్పందించడం వల్ల దురద, దద్దుర్లు
చర్మ రంధ్రాలు మూసుకుపోవడం, బ్యాక్టీరియా ప్రభావంతో సమస్య తీవ్రత
సరైన చర్మ సంరక్షణ, నాన్-కొమెడోజెనిక్ ఉత్పత్తుల వాడకం చాలా అవసరం
మొటిమలను గిల్లడం వల్ల మచ్చలు, ఇన్ఫెక్షన్లు పెరిగే ప్రమాదం



చర్మంపై అకస్మాత్తుగా మొటిమలు రావడం, దురద, ఎర్రటి దద్దుర్లు కనిపించడం వంటివి చాలా మందిని వేధించే సాధారణ సమస్యలు. ఇవి కేవలం అందానికే కాదు, కొన్నిసార్లు ఆరోగ్య సమస్యలకు కూడా సంకేతం కావచ్చు. ఇంతకీ ఈ మొటిమలు, చర్మ అలర్జీలు ఎందుకు వస్తాయి? వాటి వెనుక ఉన్న శాస్త్రీయ కారణాలు ఏమిటి? నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరంగా తెలుసుకుందాం.

మొటిమలు - ఎందుకు వస్తాయి?

మొటిమలు రావడానికి ప్రధానంగా నాలుగు అంశాలు కారణమవుతాయి.

1. సెబమ్ అధిక ఉత్పత్తి: మన చర్మంలోని సెబేషియస్ గ్రంథులు 'సెబమ్' అనే నూనె లాంటి పదార్థాన్ని ఉత్పత్తి చేస్తాయి. కౌమారదశలో లేదా హార్మోన్ల అసమతుల్యత కారణంగా ఆండ్రోజెన్ హార్మోన్ల ప్రభావం పెరిగినప్పుడు సెబమ్ ఉత్పత్తి అధికమవుతుంది. ఇది చర్మాన్ని జిడ్డుగా మార్చి మొటిమలకు దారితీస్తుంది.
2. చర్మ రంధ్రాలు మూసుకుపోవడం: అధికంగా ఉత్పత్తి అయిన సెబమ్, చనిపోయిన చర్మ కణాలతో కలిసి చర్మంపై ఉండే రోమకూపాలను (ఖీశీశ్రీశ్రీఅఎశ్రీవం) మూసివేస్తుంది. దీనివల్ల గాలి తగలని స్థితిలో వైట్‌హెడ్స్, గాలి తగిలినప్పుడు నల్లగా మారి బ్లాక్‌హెడ్స్ ఏర్పడతాయి.
3. బ్యాక్టీరియా ప్రభావం: సాధారణంగా చర్మంపై ఉండే 'క్యూటిబాక్టీరియమ్ యాక్నెస్') అనే బ్యాక్టీరియా, మూసుకుపోయిన రంధ్రాలలో వృద్ధి చెందుతుంది. ఇది మొటిమలు మరింత తీవ్రం కావడానికి కారణమవుతుంది.
4. వాపు బ్యాక్టీరియా పెరుగుదలకు ప్రతిస్పందనగా మన రోగనిరోధక వ్యవస్థ స్పందిస్తుంది. ఈ క్రమంలో చర్మంపై వాపు, ఎర్రదనం ఏర్పడతాయి. దీనివల్లే ఎర్రటి మొటిమలు, చీముతో కూడిన గడ్డలు, నొప్పితో కూడిన సిస్ట్‌లు ఏర్పడతాయి.

చర్మ అలర్జీలు - కారణాలేంటి?

దురద, దద్దుర్లు, ఎర్రదనం వంటి లక్షణాలతో కనిపించే చర్మ అలర్జీలకు కూడా నిర్దిష్ట కారణాలు ఉన్నాయి. వ్యవస్థ ప్రతిస్పందన: పుప్పొడి, దుమ్ము, కొన్ని రకాల ఆహార పదార్థాలు లేదా రసాయనాలు వంటివి కొందరిలో అలర్జీ కారకాలుగా పనిచేస్తాయి. వీటిని శరీరం హానికరమైనవిగా భావించి, వాటికి వ్యతిరేకంగా 'హిస్టమిన్' వంటి రసాయనాలను విడుదల చేస్తుంది. ఈ హిస్టమిన్‌ల వల్లే దురద, వాపు, దద్దుర్లు వస్తాయి.కాంటాక్ట్ డెర్మటైటిస్: కొన్ని రకాల సబ్బులు, ఫేస్‌వాష్‌లు, హెయిర్ డైలు, లోహాలు లేదా పెర్ఫ్యూమ్‌లలో ఉండే రసాయనాలు చర్మానికి నేరుగా తగిలినప్పుడు చికాకు కలిగిస్తాయి. ఇది తక్షణమే లేదా కొంత సమయం తర్వాత అలర్జీ రూపంలో బయటపడవచ్చు.చర్మ రక్షణ పొర దెబ్బతినడం: మన చర్మంపై సహజంగా ఉండే రక్షణ పొర) బలహీనపడినప్పుడు, చర్మం తేమను కోల్పోయి పొడిబారుతుంది. ఇలాంటి పొడి చర్మంపై అలర్జీలు, చికాకు వచ్చే అవకాశాలు ఎక్కువ.

ఆరోగ్యకరమైన చర్మం కోసం నివారణ చర్యలు

రోజుకు రెండుసార్లు మృదువైన క్లెన్సర్‌తో ముఖం శుభ్రం చేసుకోవాలి. చర్మ రంధ్రాలను మూసివేయని మాయిశ్చరైజర్‌ను వాడటం వల్ల చర్మం పొడిబారకుండా ఉంటుంది. బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా స్రూఖీ 30 లేదా అంతకంటే ఎక్కువ ఉన్న సన్‌స్క్రీన్ ఉపయోగించాలి. ఇది సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడుతుంది.మొటిమలను గిల్లడం లేదా పిండడం చేయకూడదు. అలా చేస్తే మచ్చలు పడటమే కాకుండా ఇన్ఫెక్షన్ ప్రమాదం కూడా పెరుగుతుంది.
ఏ ఉత్పత్తుల వల్ల అలర్జీ వస్తుందో గమనించి, వాటి వాడకాన్ని వెంటనే నిలిపివేయాలి.ముఖ్య గమనిక: చర్మ సమస్యలతో పాటు పెదవులు లేదా నాలుక వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి తీవ్రమైన లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే అత్యవసర వైద్య సహాయం తీసుకోవాలి. సాధారణ సమస్యలకు చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించి సరైన చికిత్స పొందడం ఉత్తమం.

మీ జీవితంలో ఒంటరిగా ఉన్నారా?



ఒంటరితనం ఆరోగ్యకరమైన జీవితకాలాన్ని తగ్గిస్తుందంటున్న తాజా అధ్యయనం
మానసిక ఆరోగ్యంపై దీని ప్రభావం అత్యంత తీవ్రంగా ఉన్నట్లు పరిశోధనలో వెల్లడి
పురుషుల్లో డిప్రెషన్, ఆందోళన లేకుండా జీవించే కాలాన్ని దాదాపు 6 ఏళ్లు తగ్గిస్తున్న ఒంటరితనం
దాదాపు 2.77 లక్షల మందిపై యూకే బయోబ్యాంక్ డేటాతో పరిశోధకులు ఈ విశ్లేషణ

ఒంటరితనం కేవలం ఒక మానసిక భావనే కాదు, అది మన ఆరోగ్యకరమైన జీవితకాలాన్ని గణనీయంగా తగ్గించేస్తుందని ఒక భారీ అధ్యయనంలో వెల్లడైంది. ఒంటరితనంతో బాధపడేవారు, సామాజికంగా అందరికీ దూరంగా ఉండేవారు ప్రధానమైన శారీరక, మానసిక వ్యాధులు లేకుండా జీవించే సంవత్సరాల సంఖ్య తక్కువగా ఉంటుందని పరిశోధకులు తేల్చారు. ముఖ్యంగా మానసిక ఆరోగ్యంపై దీని ప్రభావం అత్యంత తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. ఈ కీలక అధ్యయన వివరాలు ప్రముఖ సైన్స్ జర్నల్ 'నేచర్ కమ్యూనికేషన్స్'లో ప్రచురితమయ్యాయి. ఈ పరిశోధన కోసం యూకే బయోబ్యాంక్‌కు చెందిన 2,77,489 మంది డేటాను విశ్లేషించారు. అధ్యయనం ప్రారంభంలో 40 నుంచి 69 ఏళ్ల వయసున్న వీరంతా ఏడు రకాల ప్రధాన దీర్ఘకాలిక వ్యాధులు లేకుండా ఆరోగ్యంగా ఉన్నారు. టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్, న్యూరోడెజనరేటివ్ సమస్యలు, డిప్రెషన్, ఆందోళన వంటివి వీరిలో లేవని నిర్ధారించుకున్న తర్వాతే ఈ విశ్లేషణ చేపట్టారు. 50 ఏళ్ల వయసు నుంచి వ్యాధులు లేకుండా ఎన్ని సంవత్సరాలు ఆరోగ్యంగా జీవించగలరనే అంచనాలను ఈ అధ్యయనం ద్వారా లెక్కించారు.

ఒంటరితనం, సామాజిక ఏకాంతం మధ్య తేడా

ఈ అధ్యయనంలో పరిశోధకులు రెండు కీలక అంశాలను స్పష్టంగా వేరు చేసి చూపారు. ఒంటరితనం అంటే అర్థవంతమైన సంబంధాలు లేవని వ్యక్తిగతంగా అనుభూతి చెందడం. ఇది పూర్తిగా మానసికమైనది. సామాజిక ఏకాంతం అంటే భౌతికంగా ఇతరులతో పరిమితంగా కలవడం లేదా సామాజిక కార్యకలాపాల్లో పాల్గొనకపోవడం. ఈ రెండూ వేర్వేరు అయినప్పటికీ, రెండూ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని తేలింది.

అధ్యయనంలో ఏం తేలింది?

ఒంటరితనం, సామాజిక ఏకాంతం రెండూ అనుభవిస్తున్న వారిలో ఆరోగ్యంగా జీవించే కాలం గణనీయంగా తగ్గినట్లు గుర్తించారు. ఈ సమస్యలు లేని వారితో పోలిస్తే, ఈ రెండు సమస్యలతో బాధపడే మహిళలు సగటున 3 సంవత్సరాలు, పురుషులు 2.2 సంవత్సరాల ఆరోగ్యకరమైన జీవితకాలాన్ని కోల్పోతున్నారని అంచనా వేశారు.అయితే, మానసిక ఆరోగ్యం విషయంలో ఈ నష్టం మరింత ఎక్కువగా ఉంది. ఒంటరితనం, సామాజిక ఏకాంతంతో బాధపడే పురుషులు.. డిప్రెషన్, ఆందోళన వంటి మానసిక సమస్యలు లేకుండా జీవించే కాలాన్ని ఏకంగా 5.8 సంవత్సరాలు కోల్పోతున్నారు. మహిళల్లో ఈ నష్టం 3.7 సంవత్సరాలుగా ఉంది. శారీరక వ్యాధుల విషయంలో ఈ ప్రభావం కాస్త తక్కువగా కనిపించింది. మహిళలు 2.4 ఏళ్లు, పురుషులు 1.7 ఏళ్ల ఆరోగ్యకరమైన కాలాన్ని కోల్పోతున్నట్లు తేలింది.ఆరోగ్యకరమైన జీవనశైలి, అంటే ధూమపానం చేయకపోవడం, సరైన బరువు, వ్యాయామం, మంచి ఆహారం, నిద్ర వంటివి సామాజిక ఏకాంతం వల్ల కలిగే నష్టాన్ని కొంతమేర తగ్గించగలవని పరిశోధకులు గుర్తించారు. అయితే, ఒంటరితనం విషయంలో ఈ ప్రభావం అంత స్పష్టంగా లేదు. ఈ అధ్యయనం కేవలం పరిశీలనాత్మకమైనదేనని, ప్రత్యక్ష కారణాలను ఇది నిరూపించదని పరిశోధకులు స్పష్టం చేశారు. అయినప్పటికీ, దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించడానికి బలమైన సామాజిక సంబంధాలు ఎంత ముఖ్యమో ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.

విటమిన్ బీ12 లోపం: ముఖంపై కనిపించే ఈ లక్షణాలు నిజమేనా?

ముఖంపై మచ్చలు, తిమ్మిర్లు బీ12 లోపానికి కచ్చితమైన సంకేతాలు కావు
తీవ్రమైన అలసట, కాళ్లు చేతుల్లో తిమ్మిర్లు సాధారణ లక్షణాలుగా గుర్తింపు
శాకాహారులు, వృద్ధులలో బీ12 లోపం వచ్చే ప్రమాదం ఎక్కువ
లక్షణాలు కనిపిస్తే సొంత వైద్యం కాకుండా డాక్టర్‌ను సంప్రదించడం ముఖ్యం

శరీరానికి అత్యంత అవసరమైన పోషకాలలో విటమిన్ బీ12 ఒకటి. దీని లోపం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అయితే, ఈ లోపాన్ని గుర్తించే విషయంలో సోషల్ మీడియాలో రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ముఖంపై తిమ్మిర్లు, ఎర్రటి మచ్చలు, నల్లటి చారలు వంటివి కనిపిస్తే అది బీ12 లోపానికి సంకేతమని కొందరు చెబుతున్నారు. ఇండియన్ ఎక్స్ ప్రెస్ కథనం ప్రకారం.. ఈ వాదనల్లో ఎంతవరకు నిజముందో వైద్య నిపుణులు వివరిస్తున్నారు.

ముఖంపై లక్షణాలు నమ్మవచ్చా?



విటమిన్ బీ12 లోపం తీవ్రమైనప్పుడు నరాలపై ప్రభావం చూపుతుందని, దానివల్ల ముఖంపై తిమ్మిర్లు లేదా స్పర్శ కోల్పోవడం వంటివి జరగవచ్చని నిపుణులు అంగీకరిస్తున్నారు. అలాగే, చర్మంపై, ముఖ్యంగా చేతులు, పాదాలపై పిగ్మెంటేషన్ (చర్మం నల్లబడటం) పెరగవచ్చు. నాలుక మృదువుగా, ఎర్రగా మారి పుండయ్యే అవకాశం కూడా ఉంది. అయితే, కేవలం ముఖంపై కనిపించే ఎర్రటి మచ్చలు లేదా ఇతర చర్మ మార్పుల ఆధారంగా దీ12 లోపాన్ని నిర్ధారించడం సరికాదు. ఇవి ఇతర ఆరోగ్య సమస్యల వల్ల కూడా రావచ్చని, వీటిని మాత్రమే ప్రామాణికంగా తీసుకోకూడదు.


గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు.. కల్వకుర్తి బాధ్యతలు రజిని సాయిచంద్‌కు

హైదరాబాద్ / మాడ్గుల, అక్టోబర్ 22 (తెలంగాణ గర్జన):



తెలంగాణలో జరగనున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్‌చార్జీలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన ఎన్నికల సమీక్ష సమావేశం అనంతరం ఇన్‌చార్జీల పేర్లను వెల్లడించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భాగమైన హైదరాబాద్--మహబూబ్‌నగర్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జిగా రజిని సాయిచంద్‌ను నియమించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల కార్యాచరణను ముందుకు తీసుకెళ్లే బాధ్యతలను ఇన్‌చార్జీలకు అప్పగించారు. కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జిగా రజిని సాయిచంద్‌ను ప్రకటించడంపై బీఆర్ఎస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

డాక్టర్లు ఆపరేషన్ థియేటర్‌లోకి వెనక్కి నడుస్తూ ఎందుకు వెళ్తారు?



వెనక్కి నడుస్తూ ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్లే వైద్యులు
గౌన్ ముందు భాగాన్ని స్టెరైల్‌గా ఉంచుకోవడమే ప్రధాన లక్ష్యం
గౌన్ వెనుక భాగం స్టెరైల్‌గా ఉండదని వివరణ
తలుపులకు గౌన్ తగలకుండా ఉండేందుకు వెనక్కి నడక
స్టెరైల్ చేతులతో తలుపు హ్యాండిల్స్‌నూ తాకని వైనం

ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్తున్నప్పుడు కొందరు సర్జన్లు వెనక్కి నడుస్తూ వెళ్లడం చూసి ఉంటారు. చూస్తే కాస్త విచిత్రంగా అనిపిస్తుంది. 'ఇలా ఎందుకు వెళ్తున్నారు?' అనే సందేహం కూడా రావచ్చు. కానీ దీని వెనుక ఓ ముఖ్యమైన కారణం ఉంది. ఆపరేషన్ సమయంలో ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండేందుకు పాటించే స్టెరైల్ పద్ధతుల్లో ఇదీ ఒక భాగం. సర్జన్ గౌన్ వేసుకున్న తర్వాత ఏ భాగం శుభ్రంగా ఉండాలి? ఏ భాగాన్ని స్టెరైల్‌గా పరిగణించరు? అనే దానిపై కఠినమైన నియమాలు ఉంటాయి.

గౌన్ ముందు భాగం చాలా కీలకం

ఆపరేషన్‌కు ముందు సర్జన్ చేతులను పూర్తిగా శుభ్రం చేసుకుని స్టెరైల్ గౌన్, గ్లౌవ్స్ ధరిస్తారు. ఆ తర్వాత గౌన్ ముందు భాగం, చేతుల భాగం, గ్లౌవ్స్‌ను స్టెరైల్‌గా పరిగణిస్తారు. గౌన్ వెనుక భాగాన్ని మాత్రం స్టెరైల్‌గా చూడరు. అందుకే స్టెరైల్ అయిన ముందు భాగం బయట ఉన్న తలుపులు, గోడలు లేదా ఇతర వస్తువులకు తగలకుండా జాగ్రత్త పడాలి.

అందుకే వెనక్కి నడుస్తారు

సర్జన్ సాధారణంగా ముందుకు నడుస్తూ తలుపు దాటితే.. గౌన్ ముందు భాగం తలుపు లేదా తలుపు ఫ్రేమ్‌కు తగిలే అవకాశం ఉంటుంది. అలా జరిగితే స్టెరైల్ భాగం కలుషితం కావచ్చు. ఈ సమస్యను నివారించేందుకు కొన్ని సందర్భాల్లో సర్జన్లు వెనక్కి తిరిగి నడుస్తూ ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్తారు. ఇలా చేయడం వల్ల గౌన్ ముందు భాగం బయట ఉన్న వస్తువులకు తగలకుండా ఉంటుంది.

వెనుక నుంచి సిబ్బంది సాయం

గౌన్, గ్లౌవ్స్ వేసుకునే సమయంలో కూడా సర్జన్‌కు నర్సింగ్ సిబ్బంది వెనుక నుంచి సాయం చేస్తారు. ఈ విధానం వల్ల సర్జన్ స్టెరైల్ అయిన చేతులు, గౌన్ భాగాలను ఇతరులు తాకాల్సిన అవసరం ఉండదు. ఆపరేషన్ ప్రారంభానికి ముందే స్టెరైల్ విధానాన్ని కాపాడేందుకు ఈ జాగ్రత్తలు తీసుకుంటారు.

తలుపు కూడా చేతితో తాకరు!

స్టెరైల్ గ్లౌవ్స్ వేసుకున్న చేతులతో సాధారణ తలుపు హ్యాండిల్స్‌ను తాకకూడదు. అవి కలుషితంగా ఉండే అవకాశం ఉంటుంది. అందుకే ఆపరేషన్ థియేటర్ తలుపులు తెరవడానికి కొన్ని సందర్భాల్లో వీపు, నడుము లేదా భుజాన్ని ఉపయోగిస్తారు. ఇలా చేయడం వల్ల చేతుల స్టెరిలిటీ దెబ్బతినకుండా చూసుకుంటారు.

అసలు ఉద్దేశం ఇన్ఫెక్షన్‌ను తగ్గించడమే

ఆపరేషన్ థియేటర్‌లో ప్రతి చిన్న కదలిక వెనుక ఇన్ఫెక్షన్ నియంత్రణే ప్రధాన ఉద్దేశం. గౌన్, గ్లౌవ్స్ ధరించడం నుంచి స్టెరైల్ ప్రాంతాల్లో కదలడం వరకు ప్రతి విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటారు. వీటి లక్ష్యం బ్యాక్టీరియా లేదా ఇతర కలుషిత పదార్థాలు ఆపరేషన్ ప్రాంతానికి చేరకుండా చూడడం. అందుకే సర్జన్లు వెనక్కి నడవడం వింత అలవాటు కాదు.. రోగి భద్రత కోసం పాటించే జాగ్రత్తల్లో ఒకటి.

అవును.. నా యాస ఇలాగే ఉంటుంది!

సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టినప్పటి నుంచి తాను ఏదో ఒక అంశంపై నిరంతరం ట్రోలింగ్‌ను ఎదుర్కొంటూనే ఉన్నానని నేషనల్ క్రష్ రష్మిక మందన్న(ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా హిందీ సినిమాల్లో ఆమె మాట్లాడుతున్న దక్షిణాది యాసను లక్ష్యంగా చేసుకుని నెటిజన్లు చేస్తున్న హేళనపై ఆమె తాజాగా ఛీటుగా స్పందించారు. తన యాసపై వస్తున్న విమర్శల గురించి టాక్ షోలో కరణ్ జోహార్ ప్రశ్నించగా, రష్మిక ఎంతో పరిణతితో సమాధానమిచ్చారు. 'నేను దక్షిణాది నుంచి వచ్చిన అమ్మాయిని, కాబట్టి సహజంగానే నా మాటల్లో ఆ యాస ఉంటుంది. అలా కాకుండా నేను వేరేలా మాట్లాడాలని అనుకోవడంలో ఎలాంటి అర్థం లేదు. నా సహజమైన యాసను తప్పుగా చూడాల్సిన అవసరం లేదు' అని స్పష్టంచేశారు.

సినీ ప్రయాణం ప్రారంభమైన నాటి నుంచి తన నటన, భాష, ఉచ్చారణ లేదా వ్యక్తిత్వం.. ఇలా ఏదో ఒక విషయంలో విమర్శలు వస్తూనే ఉన్నాయని రష్మిక పేర్కొన్నారు.అయితే, ఈ నెగెటివిటీ ఏనాడూ తన కెరీర్ ఎంపికలను ప్రభావితం చేయలేదని చెప్పారు. 'ఈ విమర్శల వల్ల నా పరిధులు మార్చుకోవాలని కానీ, విభిన్న భాషా చిత్రాలలో నటించకుండా ఆగిపోవాలని కానీ నేను ఎప్పుడూ అనుకోలేదు. నాకు అన్ని పరిశ్రమల్లోనూ పనిచేయాలని, అన్ని భాషలూ మాట్లాడాలని ఉంది' అని తన ఆత్మవిశ్వాసాన్ని చాటారు. ఇతరులను మెప్పించడం కోసం తాను ముసుగు వేసుకోలేనని, తనలా తాను సానుకూలంగా ఉంటడానికే ప్రాధాన్యం ఇస్తానని రష్మిక ముగించారు.



పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా 'అక్క'..



కీర్తి సురేశ్, రాధికా ఆప్టే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'అక్క' చిత్ర ట్రైలర్‌ను నెట్‌ఫ్లిక్స్ గురువారం విడుదల చేసింది. వైఆర్ఎఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామాకు ధర్మరాజ్ శెట్టి రచన, దర్శకత్వం వహించారు. అధికారం, వారసత్వం, ప్రతీకారం వంటి అంశాల నేపథ్యంలో ఈ కథ సాగనున్నట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది.భిన్నమైన ఆశయాలు, దృఢమైన నమ్మకాలు కలిగిన ఇద్దరు శక్తిమంతమైన మహిళల మధ్య సాగే ఆధిపత్య పోరును ఈ చిత్రంలో ఆవిష్కరించనున్నారు. ఇందులో భవాని అనే పాత్రలో కీర్తి సురేశ్, రుద్ర పాత్రలో రాధికా ఆప్టే నటిస్తున్నారు. వీరితో పాటు తన్వీ అజ్మీ, మహేశ్ మంజ్రేకర్, అన్నమన్ పుష్కర్, మోనికా పన్వర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.తన పాత్ర గురించి కీర్తి సురేశ్ మాట్లాడుతూ.. "భవాని తన విలువల కోసం నిలబడే మహిళ. తన వారసత్వాన్ని కాపాడుకోవడానికి ఎంతటి సాహసానికైనా సిద్ధపడుతుంది. రాధికా ఆప్టేతో కలిసి పనిచేయడం అద్భుతమైన అనుభవం. మా రెండు పాత్రలు తెరపై విభిన్నమైన ఎనర్జీని ప్రదర్శిస్తాయి" అని తెలిపింది.

పెళ్లి పీటలెక్కనున్న 'హనుమాన్' హీరో..

టాలీవుడ్ యువ హీరో తేజ సజ్జా త్వరలో పెళ్లి చేసుకోబోతున్నాడు. డిసెంబర్‌లో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో తన వివాహం జరగనున్నట్లు వెల్లడించాడు. నవంబర్‌లో నిశ్చితార్థం నిర్వహించి, ఆ తర్వాతి నెలలో పెళ్లి వేడుక జరగనుంది. తనది పెద్దలు కుదిర్చిన వివాహమని, తల్లిదండ్రులే సంబంధం ఖరారు చేశారని తేజ తెలిపాడు.తన వ్యక్తిగత జీవితాన్ని ఎప్పుడూ గోప్యంగా ఉంచే తేజ.. పెళ్లి వేడుకను కూడా నిరాడంబరంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నాడు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే ఈ వేడుకకు హాజరుకానున్నారు. ఉదయ్‌పూర్‌లో వివాహం అనంతరం హైదరాబాద్‌లో రిసెప్షన్ నిర్వహించనున్నారు.



'జైలర్ 2'పై అల్లు అర్జున్ ప్రశంసలు



సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్ 2' సినిమాపై టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రశంసలు కురిపించాడు. రజనీకాంత్ స్టార్‌డమ్, స్టైల్, ఆరా ఈ సినిమాలో అద్భుతంగా కనిపించాయని కొనియాడాడు. ప్రేక్షకుల్లో ఉత్కంఠను పెంచే కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఆకట్టుకుందని పేర్కొన్నాడు. ఈ సందర్భంగా చిత్రబృందానికి అభినందనలు తెలిపాడు.ఈ మేరకు అల్లు అర్జున్ ఎక్స్ వేదికగా స్పందించాడు. "రజనీ సార్ స్టార్‌డమ్, స్వాగ్, ఆరాకు 'జైలర్ 2' నిజమైన నిదర్శనం.

'రిపోర్టింగ్ లైవ్' (నెట్ ఫ్లిక్స్) మూవీ రివ్యూ!

ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ కథల పట్ల ఆడియన్స్ చాలా కుతూహలంతో ఉంటారు. నేరస్థుల వ్యూహాలు .. ఆధారాలతో సహా వాళ్లను చట్టానికి పట్టించడానికి జర్నలిస్టులు చేసే ప్రయత్నాలు వంటి కథల పట్ల ప్రేక్షకులు ఎక్కువ ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు. అలాంటి ఒక కంటెంట్ తో ఓటీటీ స్క్రీన్ పైకి వచ్చిన సినిమానే 'రిపోర్టింగ్ లైవ్'. పరిణీతి చోప్రా ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమాకి, ధ్రువ్ త్రిపాఠి దర్శకత్వం వహించాడు. ఈ నెల 9వ తేదీన నేరుగా 'నెట్ ఫ్లిక్స్'లో విడుదలైన ఈ సినిమా, ఇప్పుడు తెలుగులోను అందుబాటులోకి వచ్చింది.సంధ్య యాదవ్ (పరిణీతి చోప్రా) ఒక పేరున్న టీవీ ఛానల్ లో న్యూస్ రిపోర్టర్. కెమెరామెన్ వినోద్ శర్మ (దేవెన్ భోజాని)తో కలిసి ఆమె పనిచేస్తూ ఉంటుంది. ఆ సిటీలో ఆమె నాయనమ్మతో కలిసి నివసిస్తూ ఉంటుంది. సొంతఇల్లు కొనుక్కుని సెటిలై పోవాలనేది ఆమె కోరిక. ఇక వినోద్ కి భార్య పూజ .. కూతురు 'ఇరా'నే లోకం. వాళ్ల కోసమే అతను కష్టపడి పనిచేస్తూ ఉంటాడు. వీడియో జర్నలిస్ట్ అనిపించుకోవాలనేది అతని ముందున్న ఆశయం. ఇక తాము అందించే సమాచారంతో, ఛానల్ రేటింగ్ పెంచాలనేది వాళ్ల ముఖ్య ఉద్దేశం. అలాంటి పరిస్థితులలోనే 'విసర్గావ్' అనే విలేజ్ దగ్గర 'సుమతి' నదిపై కట్టిన బ్రిడ్జ్ కూలిపోతుంది. ఆ వంతెనపై నుంచి వెళుతున్న స్కూల్



వ్యాన్ ఆ నదిలో పడిపోవడంతో స్కూల్ పిల్లలంతా చనిపోతారు. ఈ న్యూస్ ను కవర్ చేయడానికి సంధ్య – వినోద్ అక్కడికి వెళతారు. అక్కడ వాళ్లకి 'శివయ్య' తారసపడతాడు. నదిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయనీ, బ్రిడ్జ్ కూలిపోవడానికి ఇసుక తవ్వకాలే కారణమని అతను చెబుతాడు. అంతే కాకుండా రాత్రి వేళలోను తవ్వకాలు జరుగుతున్న తీరును రహస్యంగా చూపిస్తాడు. ఇసుక తవ్వకాల కారణంగా నది తన ప్రవాహ దిశను మార్చుకుందనీ, అందువలన వేల ఎకరాలు బీడు భూములుగా మారిపోయాయని సంధ్య వాళ్లకి తెలుస్తుంది. పోలీస్ అధికారులు .. ఇతర ప్రభుత్వ అధికారుల జేబులు నిండుతూ ఉండటం వల్లనే, ఇదంతా యధేచ్ఛగా సాగుతుందనే విషయాన్ని కవర్ చేస్తారు. దీని వెనకాల ఉన్న పెద్ద తలకాయ ఎవరిదన్నది తెలుసుకోవాలని నిర్ణయించుకుంటారు. ఫలితంగా వాళ్లకి ఎదురయ్యే పరిణామాలు ఎలాంటివి? అనేది మిగతా కథ.'విసర్గావ్' అనే ఒక విలేజ్ దగ్గర .. సుమతి అనే నదిపై నిర్మించిన బ్రిడ్జ్ కూలిపోతుంది. ఆ ప్రమాదంలో స్కూల్ పిల్లలు చాలామంది చనిపోతారు.

దసరా వేడుకలో నోరు జారిన రణ్‌బీర్..



బాలీవుడ్ ప్రముఖ నటుడు రణ్‌బీర్ కపూర్ తన వ్యాఖ్యల పట్ల తలెత్తిన వివాదంపై క్షమాపణలు చెప్పారు. కోల్‌కతాలో జరిగిన దసరా వేడుకలో తాను పొరపాటున మాట్లాడానని ఆయన పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నమైన పండుగ స్ఫూర్తిని తప్పుగా చెప్పే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు. చెన్నైలో జరిగిన తన తాజా చిత్రం 'రామాయణ' ప్రచార కార్యక్రమంలో ఆయన ఈ వివరణ ఇచ్చారు.

అసలేం జరిగింది?

నితీశ్ తివారీ దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి పాత్రలో నటిస్తున్న 'రామాయణ' సినిమా ప్రచారంలో భాగంగా, అక్టోబర్ 20న కోల్‌కతాలోని సాల్ట్ లేక్ సెంట్రల్ పార్క్‌లో "రామ్ ఎర్ అయోధ్య" పేరుతో దసరా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రణ్‌బీర్, పండుగ ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ పొరపాటున "చెడు ఎంత శక్తిమంతమైనదైనా, చివరికి సత్యం, మంచితనానికే అంతం జరుగుతుంది" అని అర్థం వచ్చేలా హిందీలో వ్యాఖ్యానించారు. చెడుపై మంచి గెలుస్తుందనే దసరా సందేశానికి ఇది పూర్తిగా విరుద్ధంగా ఉండటంతో సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.